సాక్షి 24|7

కర్నూలు

సోమవారం 28-8-2017

జలపాత సోయగం



భారీ వర్షాలతో అవుకు మండలం మెట్టుపల్లె సమీపంలోని మల్లాలమ్మ ఆలయం వద్ద జలపాతం కనువిందు చేస్తోంది. అవుకు నుంచి ఆరు కిలో మీటర్ల దూరంలో ఉన్న దీనిని చూడటానికి ప్రకృతి ప్రేమికులు వస్తున్నారు. జలపాతం కింద స్నానం చేస్తూ.. సెల్ఫీలు దిగుతూ సందడి చేస్తున్నారు. - అవుకు

హామీ నెరవేర్చకుంటే

ఉద్యమిస్తాం

- ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు జయంతి వెంకటేశ్వర్లు

2లో ▶

మట్టిమిద్దెలు

కూలి ఇద్దరు మృతి

7లో ▶

గణేశ్ నిమజ్జనంలో

అపశ్రుతి

- కుందూ వాగులో మునిగి యువకుడు మృతి
- ఓర్వకల్లులో దుర్ఘటన

11లో ▶



కౌంటింగ్ కేంద్రం వద్ద బ్యారికేడ్లు, పోలీస్ పహారా

టిక్.. టిక్.. టిక్.. నేడే ఫలితం

నంద్యాల ఉపఎన్నిక ఉత్కంఠకు సోమవారం తెరపడనుంది. వైఎస్సార్‌సీపీ, టీడీపీ ప్రతిష్టాత్మకంగా తీసుకొని తలపడిన ఈ ఎన్నిక ఫలితం మధ్యాహ్నానికి వెల్లడికానుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా నంద్యాల ఉప పోరు ఆసక్తికరంగా సాగింది. ఈ ఎన్నికపై భారీగా బెట్టింగ్‌లు నడిచాయి. ఎక్కడ ఇద్దరు, ముగ్గురు కలిసినా నంద్యాలలో ఎవరు గెలుస్తారనే విషయంపై చర్చ సాగేది. సర్వేలు..విశ్లేషణలు.. సరేసరి. భారీ పోలింగ్ నమోదైన నేపథ్యంలో గెలుపెవరిది అనే అంశం సోమవారం తేలిపోనుంది. - నంద్యాల

- నంద్యాల ఉపఎన్నిక కౌంటింగ్‌కు సర్వం సిద్ధం
- ఉదయం 8నుంచి కౌంటింగ్ ప్రారంభం
- మధ్యాహ్నం 12 గంటలకు ఫలితం వెల్లడి
- 600 మంది పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్తు
- పట్టణంలో 144 సెక్షన్ అమలు

నంద్యాల ఉపఎన్నిక కౌంటింగ్‌కు అధికార యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేసింది. నంద్యాల పట్టణం గిరినాథ్ సెంటర్‌లో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో కౌంటింగ్ జరుగుతుంది. ఉదయం 8గంటలకు ప్రక్రియ ప్రారంభమవుతుంది. మొత్తం 255 పోలింగ్ కేంద్రాలు ఉండగా 255 ఈవీఎంలలో నిక్షిప్తమైన ఓట్లను 19 రౌండ్లలో పూర్తి చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కౌంటింగ్‌కు 15 టేబుళ్ల ఏర్పాటు చేశామని, ఓట్ల లెక్కింపునకు 14, ఒక టేబుల్ రిటర్నింగ్ అధికారికి ఉంటుందన్నారు. ఒక్కో రౌండ్‌లో 8 నుంచి 10వేల ఓట్ల వరకు లెక్కించనున్నారు. నంద్యాల నియోజకవర్గంలో 2,18,858 ఓటర్లు ఉండగా 1,73,189 మంది ఓటింగ్‌లో పాల్గొన్నారు. కౌంటింగ్ మధ్యాహ్నం 12 గంటల్లోపు పూర్తవుతుందని అధికారులు తెలిపారు. మొదట పోస్టల్ బ్యాలెట్లు అనంతరం ఈవీఎంలలోని ఓట్లను లెక్కిస్తారు. ఓట్ల లెక్కింపులో 60మంది సిబ్బంది పాల్గొననున్నారు. కౌంటింగ్ ప్రక్రియను రిటర్నింగ్ అధికారి ప్రసన్న వెంకటేష్‌తో

మిగతా 3వ పేజీలో ▶

హామీ నెరవేర్చకుంటే ఉద్యమిస్తాం

ప్యాపిలి:

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని నెరవేర్చకపోతే ఉద్యమించాల్సి వస్తుందని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు జయంతి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం స్థానిక అమ్మవారిశాలలో ఆవోపా నాయకుల ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నంద్యాల ఉప ఎన్నిక ప్రచార సమయంలో ప్రతిపక్షనేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తాను అధికారంలోకి వస్తే ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించడం హర్షణీయమన్నారు. ఇదే సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సైతం ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించడాన్ని కూడా తాము స్వాగతిస్తున్నామని తెలిపారు. అయితే ముఖ్యమంత్రి తాను ఇచ్చిన హామీకి కట్టుబడి వెంటనే కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలన్నారు. హామీని నెరవేర్చకపోతే ఆర్యవైశ్యులు..అన్ని పార్టీల నాయకులను కలుపుకుని శ్రీకాకుళం వరకు పాదయాత్ర చేస్తారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆవోపా అధ్యక్షుడు పువ్వాడ చంద్రశేఖర్, జిల్లా ఆర్యవైశ్య సంఘం

ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు జయంతి వెంకటేశ్వర్లు



సమావేశంలో మాట్లాడుతున్న జయంతి వెంకటేశ్వర్లు

అధ్యక్షుడు పత్తి సర్వేశ్వర ప్రసాద్, జిల్లా ఆవోపా సంఘం అధ్యక్షుడు తల్లం సత్యనారాయణ, డోన్ ఆవోపా సంఘం అధ్యక్షుడు మాకం కృష్ణకిషోర్, రాష్ట్ర ఆవోపా కార్యదర్శి రత్నప్రసాద్, జిల్లా ఆవోపా కారదర్శి గురుప్రసాద్, మండల హక్కుల సమితి అధ్యక్షుడు ధనుంజయ గుప్త తదితరులు పాల్గొన్నారు.

ఆవోపా నాయకుల ప్రమాణ స్వీకారం

స్థానిక అమ్మవారి శాలలో ఆదివారం.. ప్యాపిలి ఆవోపా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అనంతరం సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షుడిగా బీసీ విజయకుమార్, ఉపాధ్యక్షుడిగా పార్థసారథి, సెక్రటరీగా చిన్న సుంకయ్య, జాయింట్ సెక్రటరీగా నాయకంటి పార్థసారథి, ట్రెజరర్‌గా జితేంద్రనాథ్.. మరో 14 మంది కార్యవర్గ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో దేవాదులు వెంకటరమణయ్య, కందిమళ్ల సత్యనారాయణ, ఎన్ఎల్ మధు, రాజా నారాయణమూర్తి, నాయకంటి రవి, రంగనాథ్, బైసాని సురేశ్ పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా

కర్నూలు బ్రాంచ్, డి.నం. 43-138, మానసక్లినిక్ ఎదురుగా, ఆంధ్రా బ్యాంక్ లేన్, ఎస్.ఆర్.పేట, కర్నూలు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన నోటీసు

దిగువ కాలమ్ నం. 1లో తెలిపిన పేరుగల వ్యక్తి రుణగ్రహీతగా ఉన్నారు. తనఖాపెట్టిన ఆస్తుల వివరాలు కాలమ్ నం. 2లో తెలియజేయబడినవి. పలుమార్లు రిమైండర్లు పంపినప్పటికీ కాలమ్ నం. 3లో తెలిపిన విధంగా వారిచే బకాయిపడిన మొత్తాలు తిరిగి చెల్లించడంలో రుణగ్రహీత విఫలమయ్యారు. ఫలితంగా ఈ బకాయిలు ఆర్‌బిఐ మార్గదర్శక సూత్రాల ప్రకారం NPAగా వర్గీకరించబడినవి. దిగువ తెలిపిన రుణఖాతాలో రుణగ్రహీతకు SARFAESI చట్టంలోని సెక్షన్ 13 (2) క్రింద 11.07.2017న ఋణగ్రహీతలకు/ గ్యారంటార్‌లకు పంపిన నోటీసు బట్వాడా కాకుండా తిరిగివచ్చినది. అందువలన ఈ ప్రకటన తేది నుండి 60 రోజులలోగా కాలమ్ నం. 3లో వారి పేర్లకు ఎదురుగా తెలిపిన మిగులు బకాయి మొత్తాలను తిరిగి చెల్లించాల్సిందిగా సంబంధిత రుణగ్రహీతను ఇందుమూలంగా కోరడమైనది. లేనియెడల వారికి బకాయి ఉన్న మొత్తాలను రాబట్టుకునేందుకు సంబంధిత రుణఖాతాలో దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తులపైన SARFA& ESI చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద చర్యలు చేపట్టుట **బ్యాంక్ ఆఫ్ బరోడా, కర్నూలు బ్రాంచ్ కర్నూలు** కు తప్పనిసరి కాగలదు.

రుణగ్రహీతల పేర్లు మరియు చిరునామా 1	తనఖా క్రింద ఆస్తులు 2	మిగులు బకాయి మొత్తం రూ. 3
శ్రీమతి S.మల్లేశ్వరి, భర్త శ్రీ G.యుగంధర్, ఫ్లాట్ నం. 502, 4వ అంతస్తు, V.C. ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్, అమీనా అబ్బాస్ నగర్, వెంకట రమణ కాలనీ, కర్నూలు & శ్రీ G. యుగంధర్ తండ్రి G.రామయ్య ఫ్లాట్ నం. 502, 4వ అంతస్తు, V.C. ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్, అమీనా అబ్బాస్ నగర్, వెంకట రమణ కాలనీ, కర్నూలు & **గ్యారంటార్** శ్రీ K. రామ్ ప్రసాద్ తండ్రి K.Ch. సుబ్బారాయుడు, ఫ్లాట్ నం. 7, బాలాజీ నగర్, కర్నూల్ **A/c No. 24210600000262 (TL/HL) A/c No.24210600000093 (TL/HIL)**	కర్నూలు మున్సిపల్ పరిధులలో (D.No.45/142/K70 గల ఇంటి దగ్గర) కల్లూరు గ్రామం, 45వ వార్డ్, అమీనా అబ్బాస్ నగర్, సర్వే నం. 391లోని 1/30 వ అవిభాజ్య వాటా, అపార్ట్‌మెంట్ ''V.C.ఎన్‌క్లేవ్''లో 4వ అంతస్తులో ఫ్లాట్ నం 502 యొక్క న్యాయోచిత తనఖా. ఇది 1066.66 చ.గ.లు కలిగి ఉండి ప్లాట్ నం.లు 140, 141, 145 & 146లో ఉండి 35.55 చ.గ.ల విస్తీర్ణం కలిగి ఉంది. **ఫ్లాట్ శ్రీమతి S. మల్లేశ్వరి భర్త శ్రీ G.యుగంధర్ స్వంతమై ఉంది. ఫ్లాట్ సరిహద్దులు దిగువ విధంగా ఉన్నాయి:** తూర్పు: ఖాళీ పశ్చిమం: ప్యాసేజ్ (ఫ్లాట్ నం. 501) ఉత్తరం : ఖాళీ దక్షిణం: ఖాళీ (ఫ్లాట్ నం. 503) ప్లింత్ ఏరియా = 33.5x29.5= 988చ.అ.లు, కామన్ ఏరియా = 147చ.అ.లు, మొత్తం : 1135చ.అ.లు.	హౌసింగ్ లోన్ A/c. No. 24210600000262 కోసం రూ. 9,66,201/- + 23-07-2016 నుండి వసూలు కాని వడ్డీ+ వర్తించని వడ్డీ & హోమ్ ఇంప్రూవ్‌మెంట్ లోన్ A/c No. 24210600000093 కోసం రూ. 1,24,991/- + 30.07.2016 నుండి వసూలు కాని వడ్డీ+ వర్తించని వడ్డీ

తేది: 28-08-2017 అధీకృత అధికారి
ప్రదేశం :కర్నూలు బ్యాంక్ ఆఫ్ బరోడా, కర్నూలు బ్రాంచ్, కర్నూలు

బ్యాంక్ ఆఫ్ బరోడా

కర్నూలు బ్రాంచ్, డి.నం. 43-138, మానసక్లినిక్ ఎదురుగా, ఆంధ్రా బ్యాంక్ లేన్, ఎస్.ఆర్.పేట, కర్నూలు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన నోటీసు

దిగువ కాలమ్ నం. 1లో తెలిపిన పేరు గల వ్యక్తి రుణగ్రహీతగా ఉన్నారు. తనఖాపెట్టిన ఆస్తుల వివరాలు కాలమ్ నం. 2లో తెలియజేయబడినవి. పలుమార్లు రిమైండర్లు పంపినప్పటికీ కాలమ్ నం.3లో తెలియజేసిన విధంగా వారిచే బకాయిపడిన మొత్తాలు తిరిగి చెల్లించడంలో రుణగ్రహీత విఫలమయ్యారు. ఫలితంగా ఈ బకాయిలు ఆర్‌బిఐ మార్గదర్శక సూత్రాల ప్రకారం NPAగా వర్గీకరించబడినవి. దిగువ తెలిపిన రుణఖాతాలో రుణగ్రహీతకు SARFAESI చట్టంలోని సెక్షన్ 13 (2) క్రింద 11-07-2017న ఋణగ్రహీతలు/ గ్యారంటార్‌లకు పంపిన నోటీసు బట్వాడా కాకుండా తిరిగివచ్చినది. అందువలన ఈ ప్రకటన తేది నుండి 60 రోజులలోగా కాలమ్ నం. 3లో వారి పేర్లకు ఎదురుగా తెలిపిన మిగులు బకాయి మొత్తాలను తిరిగి చెల్లించాల్సిందిగా సంబంధిత రుణగ్రహీతను ఇందుమూలంగా కోరడమైనది. లేనియెడల వారికి బకాయి వున్న మొత్తాలను రాబట్టుకునేందుకు సంబంధిత రుణఖాతాలో దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తులపైన SARFA& ESI చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద చర్యలు చేపట్టుట **బ్యాంక్ ఆఫ్ బరోడా, కర్నూలు బ్రాంచ్, కర్నూలు** కు తప్పనిసరి కాగలదు.

రుణగ్రహీతల పేర్లు మరియు చిరునామా 1	తనఖా క్రింద ఆస్తులు 2	మిగులు బకాయి మొత్తం రూ. 3
శ్రీ K.జ్ఞాన ప్రసాద్ తండ్రి K.బాలసుబ్రహ్మణ్యం, ఫ్లాట్ నం. 103, మొదటి అంతస్తు, బృందావన్ ప్లాజా, సప్తగిరి నగర్, డోర్ నం. 46/1-1-K-D-4 దగ్గర, కర్నూల్ & శ్రీమతి K.శారద భర్త శ్రీ K.జ్ఞాన ప్రసాద్, ఫ్లాట్ నం. 103, మొదటి అంతస్తు, బృందావన్ ప్లాజా, సప్తగిరి నగర్, డోర్ నం. 46/1-1-K-D-4 దగ్గర, కర్నూల్ **గ్యారంటార్:** శ్రీ V.మొహిద్దీన్ సాహెబ్ తండ్రి V.మస్తాన్, ఫ్లాట్ నం. 203, బృందావన్ ప్లాజా, ఆదిత్య టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ దగ్గర, హార్ట్ & బ్రెయిన్ హాస్పిటల్, A-క్యాంప్, కర్నూల్ A/c. No. 24210600000593 (TL/HL)	కర్నూల్ జిల్లా కర్నూల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో వార్డ్ నం. 46, డోర్ నం. 46/1-1-K-D-4 దగ్గర, సప్తగిరి నగర్, బృందావన్ ప్లాజా, కల్లూర్‌లో సర్వే నం. 909A, నివాస ఫ్లాట్ నం. 103 యొక్క న్యాయోచిత తనఖా ఇది 685.75 చ.గ.ల మొత్తం విస్తీర్ణంలో 48.08 చ.గ.ల విస్తీర్ణం కలిగి 7.011% వాటా ఇండివిజ్యువల్ & అవిభాజ్య ప్రయోజనంతోపాటు 1525 చ.అ.ల విస్తీర్ణం కలిగి ఉంది. శ్రీ K.జ్ఞాన ప్రసాద్ తండ్రి K.బాలసుబ్రహ్మణ్యం & శ్రీమతి K.శారద భర్త K.జ్ఞానప్రసాద్ స్వంతమై ఉంది. ఫ్లాట్ సరిహద్దులు దిగువ విధంగా ఉన్నాయి: తూర్పు: 5 వెడల్పు యుటిలిటీ, పశ్చిమం: మ్యాండెటరీ ఖాళీ ప్రదేశం, ఉత్తరం: 6 వెడల్పు కారిడార్, దక్షిణం: మ్యాండెటరీ ఖాళీ ప్రదేశం.	రూ. 11,36,889/- + 20-07-2016 నుండి వసూలుకాని వడ్డీ + వర్తించని వడ్డీ

తేది: 28-08-2017 అధీకృత అధికారి
ప్రదేశం :కర్నూలు బ్యాంక్ ఆఫ్ బరోడా, కర్నూలు బ్రాంచ్, కర్నూలు

బ్యాంక్ ఆఫ్ బరోడా

కర్నూలు బ్రాంచ్, డి.నం. 43-138, మానసక్లినిక్ ఎదురుగా, ఆంధ్రా బ్యాంక్ లేన్, ఎస్.ఆర్.పేట, కర్నూలు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన నోటీసు

దిగువ కాలమ్ నం.1లో తెలిపిన పేరుగల వ్యక్తి రుణగ్రహీతగా ఉన్నారు. తనఖాపెట్టిన ఆస్తుల వివరాలు కాలమ్ నం. 2లో తెలియజేయబడినవి. పలుమార్లు రిమైండర్లు పంపినప్పటికీ వారిచే బకాయిపడిన మొత్తాలు తిరిగి చెల్లించడంలో రుణగ్రహీత విఫలమయ్యారు. అవి కాలమ్ నం 3లో చూపబడినవి. ఫలితంగా ఈ బకాయిలు ఆర్‌బిఐ మార్గదర్శక సూత్రాల ప్రకారం ఎన్‌పిఎలుగా వర్గీకరించబడినవి. దిగువ తెలిపిన రుణఖాతాలో రుణగ్రహీతకు SARFAESI చట్టంలోని సెక్షన్ 13 (2) క్రింద 11-07-2017న ఋణగ్రహీతలు/ గ్యారంటార్‌లకు పంపిన నోటీసు బట్వాడా కాకుండా తిరిగివచ్చినది.అందువలన ఈ ప్రకటన తేది నుండి 60 రోజులలోగా కాలమ్ నం. 3లో వారి పేర్లకు ఎదురుగా తెలిపిన మిగులు బకాయి మొత్తాలను తిరిగి చెల్లించాల్సిందిగా సంబంధిత రుణగ్రహీతను ఇందుమూలంగా కోరడమైనది. లేనియెడల అతని నుండి బకాయి వున్న మొత్తాలను రాబట్టుకునేందుకు సంబంధిత రుణఖాతాలో దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తులపైన SARFA& ESI చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద చర్యలు చేపట్టుట **బ్యాంక్ ఆఫ్ బరోడా, కర్నూలు బ్రాంచ్, కర్నూలు** కు తప్పనిసరి కాగలదు.

రుణగ్రహీతల పేరు మరియు చిరునామా 1	తనఖాపెట్టిన ఆస్తులు 2	మిగులు బకాయి మొత్తం రూ. 3
శ్రీ వడపల్లి మొహిద్దీన్ సాహెబ్ తండ్రి స్వర్గీయ వి. మస్తాన్ మరియు శ్రీమతి షేక్ ఆషా భర్త శ్రీ వాడపల్లి మొహిద్దిన్ సాహెబ్, ఫ్లాట్ నం. 203, బృందావన్ ప్లాజా, సప్తగిరి నగర్, కర్నూలు **గ్యారంటార్** శ్రీ గ్నాన ప్రసాద్ తండ్రి కె. బాల సుబ్రమణ్యం, ఫ్లాట్ నం. 103, మొదటి అంతస్తు, బృందావన్ ప్లాజా, సప్తగిరి నగర్, కర్నూలు అకౌంట్‌నం. 24210600000567 (TL/HL)	రిజిస్ట్రేషన్ సబ్‌జిల్లా మరియు కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా అధికార పరిధిలో కల్లూరు మునిసిపల్ కార్పొరేషన్, సర్వే నం. 909-ఎ, 46వ వార్డులో డి.నం. 46/1-1-కె-డి-4 సమీపాన సప్తగిరి నగర్‌లో 1525 చ.అ.ల విస్తీర్ణం, బృందావన్ ప్లాజా అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో నం. 203 కలిగి 2వ అంతస్తులోని రెసిడెన్షియల్‌ప్లాట్ యొక్క న్యాయోచిత తనఖా **శ్రీ వాడపల్లి మొహిద్దీన్ సాహెబ్ తండ్రి స్వర్గీయ వి. మస్తాన్ మరియు శ్రీమతి షేఖ్ ఆషా భర్త శ్రీ వాడపల్లి మొహిద్దీన్ సాహెబ్ పేరున ఫ్లాట్ స్వంతమై ఉంది. ఫ్లాట్ సరిహద్దులు దిగువ విధంగా ఉన్నాయి.** తూర్పు : 5 అ.ల వెడల్పు యుటిలిటీ స్పేస్. పశ్చిమం : తప్పనిసరి ఖాళీ స్థలం ఉత్తరం : 6 అ.ల వెడల్పు కారిడార్, దక్షిణం: తప్పనిసరి ఖాళీ స్థలం.	**రూ. 15,29,465 + 29-10-2015 నుండి వసూలు కాని వడ్డీ + వర్తించని వడ్డీ**

తేది: 28-08-2017 అధీకృత అధికారి
ప్రదేశం :కర్నూలు బ్యాంక్ ఆఫ్ బరోడా, కర్నూలు బ్రాంచ్, కర్నూలు

బ్యాంక్ ఆఫ్ బరోడా

కర్నూలు బ్రాంచ్, డి.నం. 43-138, మానసక్లినిక్ ఎదురుగా, ఆంధ్రా బ్యాంక్ లేన్, ఎస్.ఆర్.పేట, కర్నూలు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన నోటీసు

దిగువ కాలమ్ నం. 1లో తెలిపిన పేరుగల వ్యక్తి రుణగ్రహీతగా ఉన్నారు. తనఖాపెట్టిన ఆస్తుల వివరాలు కాలమ్ నం. 2లో తెలియజేయబడినవి. పలుమార్లు రిమైండర్లు పంపినప్పటికీ కాలమ్ నం. 3లో తెలిపిన విధంగా వారిచే బకాయిపడిన మొత్తాలు తిరిగి చెల్లించడంలో రుణగ్రహీత విఫలమయ్యారు. ఫలితంగా ఈ బకాయిలు ఆర్‌బిఐ మార్గదర్శక సూత్రాల ప్రకారం NPAగా వర్గీకరించబడినవి. దిగువ తెలిపిన రుణఖాతాలో రుణగ్రహీతకు SARFAESI చట్టంలోని సెక్షన్ 13 (2) క్రింద 18.05.2017న ఋణగ్రహీతలకు/ గ్యారంటార్‌లకు పంపిన నోటీసు బట్వాడా కాకుండా తిరిగివచ్చినది. అందువలన ఈ ప్రకటన తేది నుండి 60 రోజులలోగా కాలమ్ నం. 3లో వారి పేర్లకు ఎదురుగా తెలిపిన మిగులు బకాయి మొత్తాలను తిరిగి చెల్లించాల్సిందిగా సంబంధిత రుణగ్రహీతను ఇందుమూలంగా కోరడమైనది. లేనియెడల వారికి బకాయి ఉన్న మొత్తాలను రాబట్టుకునేందుకు సంబంధిత రుణఖాతాలో దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తులపైన SARFA& ESI చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద చర్యలు చేపట్టుట **బ్యాంక్ ఆఫ్ బరోడా, కర్నూలు బ్రాంచ్ కర్నూలు** కు తప్పనిసరి కాగలదు.

రుణగ్రహీతల పేర్లు మరియు చిరునామా 1	తనఖా క్రింద ఆస్తులు 2	మిగులు బకాయి మొత్తం రూ. 3
రుణగ్రహీత : శ్రీ షేక్ అబ్దుల్ రషీద్, తండ్రి శ్రీ షేక్ అబ్దుల్ ఖాదర్, ఇం.నం. 17 - 144 - డి- 11 - డి, జగజ్జననీ నగర్, నంద్యాల, కర్నూలు జిల్లా. **గ్యారంటార్ :** శ్రీ మహమ్మద్ షేక్‌షావలీ, తండ్రి ఎం.జాఫర్ సాహెబ్, ఇం.నం. 25/ 251, సంజీవనగర్, నంద్యాల, కర్నూలు జిల్లా. **A/c No. 24210600001102 (TL/HL)**	శ్రీ షేక్ అబ్దుల్ రషీద్, తండ్రి శ్రీ S.అబ్దుల్ ఖాదర్ పేరున ఉండి కర్నూలు జిల్లా, ఓర్వకల్ మండలం, నన్నూరు గ్రామ పంచాయతీ పరిధులలో **"మయూరి క్లాసిక్"**, సర్వే నం. 1198లో ఆమోదిత లే అవుట్ L.DIS No. 16/71లో నిర్మించిన 750.00 చ.అ.ల విస్తీర్ణపు భవనం, నివాసిత ప్లాట్ నం. 280-A యొక్క న్యాయోచిత తనఖా. **ఇంటి సరిహద్దులు దిగువ విధంగా ఉన్నవి.** తూర్పు: ప్లాట్ నం. 280, పశ్చిమం:33 అడుగుల వెడల్పు రోడ్, ఉత్తరం: ప్లాట్ నం. 281-A, దక్షిణం: ప్లాట్ నం. 279-C. ప్లాట్ విస్తీర్ణం: తూర్పు-పశ్చిమం: 33 అడుగులు లేదా 10.05 మీటర్లు, ఉత్తరం-దక్షిణం: 37 అడుగులు లేదా 11.27 మీటర్లు ఇల్లు/ప్లాట్ మొత్తం విస్తీర్ణం: 1221 చ.అడుగులు లేదా 135.66 చ.గజాలు.	**రూ.5,33,524/- + 31-12-2013** నుండి వసూలు కాని వడ్డీ + వర్తించని వడ్డీ

తేది: 28-08-2017 అధీకృత అధికారి
ప్రదేశం :కర్నూలు బ్యాంక్ ఆఫ్ బరోడా, కర్నూలు బ్రాంచ్, కర్నూలు

ప్రజలను వంచించిన బాబు

- వచ్చే ఎన్నికల్లో టీడీపీకి గుణపాఠం చెప్పాలి
- వైఎస్‌ఆర్‌సీపీని గెలిపించుకొని రాజన్న రాజ్యం తెచ్చుకోవాలి
- నవరత్నాలు సభలో ఎమ్మెల్యే ఐజయ్య





నవరత్నాల సభలో మాట్లాడుతున్న మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఐజయ్య (ఇన్‌సెట్లో) హాజరైన బూత్ కమిటీ సభ్యులు, పార్టీ శ్రేణులు

నందికొట్కూరు:

గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలను వంచించారని వైఎస్‌ఆర్‌సీపీ నందికొట్కూరు ఎమ్మెల్యే ఐజయ్య విమర్శించారు. ఆదివారం పట్టణంలోని ముబారక్ షాదీఖానలో నవరత్నాల సభ నిర్వహించారు. నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన బూత్ కమిటీల సభ్యులు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నిక జరిగిన మరుసటి రోజే వైఎస్‌ఆర్‌సీపీ నేత, మాజీ ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణి రెడ్డిపై అధికార పార్టీకి చెందిన అభిరుచి మధు కత్తితో దాడికి పాల్పడడం రాష్ట్రంలో నడుస్తున్న రౌడీ రాజ్యానికి నిదర్శనమన్నారు. 2014 ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు 600కు పైగా హామీలను బాబు ఇచ్చారన్నారు. అందులో పది హామీలు కూడా నెరవేర్చలేదన్నారు. ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి ఊసేత్తడం లేదన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన నవరత్నాలను గడపగడపకూ తీసుకెళ్లాలని బూత్ కమిటీలకు పిలుపునిచ్చారు. నందికొట్కూరు అంటే జగనన్నకు అమితమైన ప్రేమ అని చెప్పారు.

రాజన్న రాజ్యం తెచ్చుకుందాం

రాజన్న రాజ్యం రావాలంటే జగనన్నను ముఖ్యమంత్రి చేసుకోవాలని ఎమ్మెల్యే ఐజయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే వైఎస్‌ఆర్ రైతు భరోసాతో ప్రతి రైతు కుటుంబానికి ఏడాదికి రూ.12,500 చొప్పున నాలుగేళ్లపాటు రూ.50వేలు రైతుల చేతికందుతుందన్నారు. డ్వాక్రా అక్కాచెల్లెమ్మలు, పొదుపు సంఘాలను బలోపేతం చేసేందుకు రూ.15వేల కోట్లతో వైఎస్‌ఆర్ ఆసరా పథకం ప్రవేశపెడతారన్నారు. రూ. వెయ్యి పింఛన్‌ను రూ.2వేలకు పెంచడంతో వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ఎంతో ఆసరాగా ఉంటుందని, పేద కుటుంబాల్లోని పిల్లల చదువుకు ఏడాదికి రూ.10వేల నుంచి రూ.20వేలు నేరుగా తల్లులకే ఇచ్చే విధంగా అమ్మ ఒడి పథకం, పేదలకు పక్కా ఇల్లు అందించడం , ఆరోగ్య శ్రీ పథకానికి పూర్వ వైభవం తీసుకోరావడం జరుగుతుందన్నారు. విద్యార్థుల ఉన్నత చదువుకు ఫీజు రీయింబర్స్‌మెంట్, జలయజ్ఞ ప్రాజెక్టుల పూర్తి, మూడు దశల్లో మద్యపాన నిషేధం తదితర కార్యక్రమాలతో రాష్ట్రం అభివృద్ధిబాట పడుతుందన్నారు. ఈ పథకాల గురించి ప్రజలకు వివరించాలని పార్టీ బూత్‌కమిటీ సభ్యులకు సూచించారు.

గుండ్రేవుల ప్రాజెక్టుతో సస్యశ్యామలం

గుండ్రేవుల ప్రాజెక్టు పూర్తి అయితే కేసీ కెనాల్ పరిధిలోని ఆయకట్టుకు సం వృద్ధిగా సాగునీరు, పల్లెలకు తాగు నీరు అందుతుందని వైఎస్‌ఆర్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగాల భరత్‌కుమార్‌రెడ్డి అన్నారు. జగనన్న అధికారంలోకి వస్తే గుండ్రేవులను నిర్మిస్తానని ఇప్పటికే హామీ ఇచ్చారన్నారు. ఈ నవరత్నాల శిక్షణ కార్యక్రమంలో మిడుతూరు జెడ్పీటీసీ యుగంధర్‌రెడ్డి, ఎమ్మెల్యే తనయుడు రాజశేఖర్, వైఎస్‌ఆర్‌సీపీ రైతు విభాగం జిల్లా కార్యదర్శి జనార్దన్‌రెడ్డి, పార్టీ మండలాల కన్వీనర్లు చౌడయ్య, రమాదేవి, లోకేష్‌రెడ్డి, నాయకులు భరత్‌రెడ్డి, వెంకటరెడ్డి, నాగేశ్వరరెడ్డి, కాంతారెడ్డి, బంగ్లా వెంకటరెడ్డి, ఉపేంద్రారెడ్డి, మీ సేవా మోహన్‌రెడ్డి, శంకరయ్య, ఆయా గ్రామాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

టిక్.. టిక్.. నేడే ఫలితం



సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలిస్తున్న ఎస్పీ గోపీనాథ్ జట్టి



కౌంటింగ్ కేంద్రం వద్ద బందోబస్తు

▶ మొదటి పేజీ తరువాయి

పాటు జిల్లా కలెక్టర్ సత్యనారాయణ పర్యవేక్షించనున్నారు.

ఓటింగ్ శాతం పెరగడంతో టీడీపీలో ఆందోళన..

వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా శిల్పామోహన్‌రెడ్డి, టీడీపీ అభ్యర్థిగా భూమా బ్రహ్మానందరెడ్డి ప్రధాన పోటీ దారులుగా ఉన్నారు. ఈనెల 23వ తేదీన జరిగిన పోలింగ్‌లో ఓటింగ్ శాతం పెరగడంతో టీడీపీలో ఆందోళన మొదలైంది. వైఎస్సార్‌సీపీకి పట్టు ఉన్న గోస్పాడు మండలంలో 90.81శాతం పోలింగ్ నమోదు కావడం, అలాగే నంద్యాల మండలంలో 87.61 శాతం, పట్టణంలో 74 శాతం పోలింగ్ జరగడంతో టీడీపీ నాయకులు ఆందోళనకు లోనవుతున్నారు. నంద్యాల నియోజకవర్గంలో 1,11,018 మంది మహిళా ఓటర్లు ఉండగా 88,639 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. మహిళలు అధిక శాతం ఓటింగ్‌లో పాల్గొనడంతో వైఎస్సార్‌సీపీకి కలసి వస్తుందని పరిశీలకులు అంచనా వేస్తున్నారు.

భారీ బందోబస్తు... : కౌంటింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లా ఎస్పీ గోపినాథ్ జట్టి.. 600 మంది పోలీసులతో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలో 30 పోలీస్ యాక్టు, సెక్షన్ 144 అమలు చేస్తున్నామని, ఐదుగురు మించి ఎవరూ గుంపులుగా ఉండరాదని ఎస్పీ అన్నారు. కౌంటింగ్ హాల్ వద్ద మూండంచెల భద్రతను ఏర్పాటు చేశామన్నారు. ఉప ఎన్నికల ఫలితాలు తర్వాత ర్యాలీలు, బాణ సంచా పేల్చరాదన్నారు. ఎవరైనా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినా, కవ్వింపు చర్యలకు పాల్పడినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రాకపోకల మళ్లింపు..

కౌంటింగ్‌ను దృష్టిలో ఉంచుకొని పాలిటెక్నిక్ కాలేజీ సమీపంలో ఉన్న ఐదు కాలనీల రహదారులను బ్లాక్ చేసినట్లు ఎస్పీ గోపినాథ్‌జట్టి తెలిపారు. ఎస్‌బీఐ కాలనీ, సుద్దుల పేట, టూటౌన్ పోలీస్ స్టేషన్, పాలిటెక్నిక్ కాలేజీ, పద్మావతినగర్, సరస్వతినగర్, రెవెన్యూక్వార్టర్స్ రహదారుల గుండా వెళ్లే వాహనాలు మళ్లిస్తున్నట్లు చెప్పారు. కౌంటింగ్ హాల్ పరిసరాలను, పట్టణంలోని సమస్యాత్మక ప్రాంతాలను ఆయన పరిశీలించారు. నాయకుల ఇళ్ల వద్ద, గ్రామాల్లో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.

కట్టుదిట్ట ఏర్పాట్లు

కర్నూలు(అగ్రికల్చర్): నంద్యాల ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపునకు కట్టుదిట్టమై ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎస్. సత్యనారాయణ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... కౌంటింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా అన్ని చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు.



ఎల్‌ఈడీ స్క్రీన్‌పై ఫలితాల వెల్లడి..

కౌంటింగ్ ఫలితాలను వెల్లడించేందుకుఎల్‌ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేశారు. ప్రతి రౌండ్ ఫలితాలను దీనిపైనే వెల్లడిస్తామని అధికారులు తెలిపారు. మీడియా సిబ్బందికి కౌంటింగ్ హాల్‌లోకి ప్రవేశం ఉండబోదు. ఎన్నికల అధికారి గుర్తింపు కార్డు ఉన్న వారు మాత్రమే కౌంటింగ్ హాల్ ప్రాంగణంలో ఉంటారు.

వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చకుంటే యుద్ధమే



నినాదాలు చేస్తున్న వీఆర్‌పీఎస్ నాయకులు

కర్నూలు(అర్బన్) : వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చకుంటే ప్రభుత్వంపై యుద్ధం ప్రకటిస్తామని వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎం.సుభాష్ చంద్ర బోస్ హెచ్చరించారు. ఆదివారం స్థానిక సి.క్యాంప్‌లోని ఆయన నివాసంలో వీఆర్‌పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 5వ తేదీలోగా వాల్మీకుల అంశంపై ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో అక్టోబర్ 8న కర్నూలులో భారీ ఎత్తున వీఆర్‌పీఎస్ రాష్ట్ర మహాసభలు నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. సమావేశంలో వీఆర్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడూరు గిడ్డయ్య, కార్యదర్శులు రవిచంద్ర, గోవింద్, శేఖర్, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, నాయకులు బోయ గోపి, లోకేష్, రంగన్న, మద్దిలేటి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

భవిష్యం

మేషం: పనులు సకాలంలో పూర్తి. సంఘంలో ఆదరణ. దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం. భూలాభాలు. వృత్తి, వ్యాపారాలలో ఒత్తిడులు తొలగుతాయి.

వృషభం: చిన్ననాటి స్నేహితులను కలుసుకుని ఉత్సాహంగా గడుపుతారు. సేవలకు గుర్తింపు రాగలదు. ఆకస్మిక ధన, వస్తులాభాలు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు హోదాలు.



మిథునం: మిత్రులతో మాటపట్టింపులు. ధనవ్యయం. పనులు ముందుకు సాగవు. ప్రయాణాలు వాయిదా. వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి. ఉద్యోగులకు వివాదాలు.

కర్కాటకం: రుణయత్నాలు. ప్రయాణాలలో అవాంతరాలు. బంధువులతో విభేదాలు. అనుకోని ఖర్చులు. ఆరోగ్యభంగం. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

సింహం: పరిస్థితులు అనుకూలిస్తాయి. సంఘంలో గౌరవం పెరుగుతుంది. ఆసక్తికర సమాచారం. ఇంటాబయటా అనుకూలం. వృత్తి, వ్యాపారాలలో నూతనోత్సాహం.

కన్య: కుటుంబసభ్యులతో స్వల్ప వివాదాలు. ఆర్థిక లావాదేవీలు మందగిస్తాయి. శ్రమాధిక్యం. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నిరాశాజనకంగా ఉంటుంది.

తుల: పలుకుబడి పెరుగుతుంది. ఆస్తిలాభ సూచనలు. ప్రముఖులతో పరిచయాలు. బాకీలు వసూలవుతాయి. వ్యాపారాలలో కొత్త పెట్టుబడులు. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

వృశ్చికం: కొన్ని పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక లావాదేవీలు మందకొడిగా సాగుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొన్ని మార్పులు.

ధనుస్సు: పలుకుబడి పెరుగుతుంది. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. సన్నిహితుల నుంచి శుభవార్తలు. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు సంతోషకర సమాచారం.

మకరం: నూతన ఉద్యోగప్రాప్తి. చిన్ననాటి మిత్రుల కలయిక. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూలత.

కుంభం: పనుల్లో ప్రతిబంధకాలు. రాబడికి మించిన ఖర్చులు. అనారోగ్యం. కుటుంబ సభ్యులతో విభేదాలు. వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి. ఉద్యోగులకు పనిఒత్తిడులు.

మీనం: కుటుంబసభ్యులతో వైరం. శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశాజనకంగా ఉంటుంది.

– సింహంభట్ల సుబ్బారావు

కర్నూలు సేవలు

సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని	ఆది
సంస్కృతి	రైల్వే	ప్రజావసరాలు	మనకోసం	లైఫ్ స్టైల్	షాపింగ్	రవాణా

డ్రామా శిక్షణ కేంద్రాలు

శాంతి చిత్రకళా సమితి 9963368579
లలిత కళాసమితి కళా సమాజం, సి-క్యాంప్ 270667
విశ్వ కళా సాహితి సమితి, మార్కెట్ యార్డు వద్ద 94940 48992
కళావాహిణి, రైల్వే స్టేషన్ వద్ద 93945 15510
మారుతి కళాసమితి, రైల్వే స్టేషన్ నీళ్ల ట్యాంకు వద్ద 99087 19635
గురు రాఘవేంద్ర కళాసమితి 93999 74247
రంగ మాధురీ కళాసమితి, గురు బ్రహ్మనగర్ 98662 11571
నవరస నాట్య కళాసమితి 97016 04727
శివ వెంకటసాయి కళాసమితి 99087 19635
రంగస్థల కళాకారుల సంక్షేమం, త్రిలింగ భవన్ పాతబస్టాండ్ 96762 35517

సంగీత కళాశాలలు

ప్రభుత్వ శారద సంగీత కళాశాల, ఎన్ఆర్‌పేట 221860
శ్రీ సాయి సరస్వతి సంగీత నిలయం, శ్రీ నగర్ కాలనీ 97045 75159, 98856 59123
శ్రీ సాయి సంగీత నిలయం 99088 64168
ప్యాషన్ మ్యూజిక్ అకాడమీ 99598 57659

డ్యాన్స్ శిక్షణ కేంద్రాలు

నృత్యజ్యోతి డ్యాన్స్ శిక్షణా కేంద్రం, గాంధీ నగర్ 97039 93841
న్యూ పవర్ డ్యాన్స్ అకాడమీ, శకుంతల కళ్యాణ మండపం ఎదురుగా 98491 58848
సాయి గణేష్ నృత్య కళామందిర్ 9949798717
కర్నూలు సైక్లోన్ డ్యాన్స్ ఇన్‌స్టిట్యూట్ 9949812212

మ్యూజియం

పురావస్తు శాఖ ప్రదర్శనా కేంద్రం, గౌరి గోపాల్ ఎదురుగా, కిసాన్ ఘాట్ 279708

ఆడిటోరియాలు

సునయన ఆడిటోరియం, కలెక్టరేట్ 277168
లలిత కళాసమితి, సి-క్యాంప్ సెంటర్ 270667
మున్సిపల్ ఓపెన్ థియేటర్, పాతబస్టాండ్ 98499 08499
అంబేద్కర్ భవన్, రాజ్‌విహార్ 98499 03641

టెలిఫోన్ ఫిర్యాదులు

ఫ్రీకాల్ (కంప్యూటర్ వాయిస్) 198
వెంకటరమణ కాలనీ ఎక్ఛేంజ్ 252198
కలెక్టరేట్ ఎక్ఛేంజ్ 277198
కృష్ణా నగర్ ఎక్ఛేంజ్ 232198
బి-క్యాంప్ ఎక్ఛేంజ్ 272198
హెడ్ పోస్టాఫీసు ఎక్ఛేంజ్ 242198
ఎస్‌ఏపీ క్యాంపు ఎక్ఛేంజ్ 259198
శ్రీనివాస నగర్ మెయిన్ బ్రాంచ్ 228884

విద్యుత్ ఫిర్యాదులు

సెంట్రల్ సెక్షన్, పవర్ హౌస్ 221919, 221918
బళ్లారి రోడ్డు సెక్షన్ 250577
ఇండస్ట్రియల్ ఎస్టేట్ 233304
బి-క్యాంపు సెక్షన్ 229862
ఓల్డ్ టౌన్ సెక్షన్ 240276

హస్త కళలు

విష్ణు హాండీక్రాఫ్ట్స్ ఎంపోరియం 249887

ఎమర్జెన్సీ సర్వీసెస్



పోలీసు 100
అంబులెన్స్ 108
అగ్నిమాపకం 101
నేర నిరోధక విభాగం 1090
ట్రాఫిక్ సహాయం 1073
విద్యుత్ ఫిర్యాదులు 155333
ఆరోగ్య సమాచారం 104
ఫ్రీ సర్వీస్ (ఆరోగ్యం) 102

బ్లడ్ బ్యాంకులు

ప్రభుత్వాసుపత్రి బ్లడ్ బ్యాంక్ 255423
రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్255347
'విశ్వభారతి' బ్లడ్ బ్యాంక్ 229294
ఆర్ఆర్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ 223131

24 గం. మెడికల్ షాపులు

గౌరిగోపాల్ 255499
సాయి గణేష్ (ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో) 255513
సాయి ఫార్మసి (ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో) 255065
అపోలో బుధవారపేట279735
అపోలో గాంధీ నగర్ 278968
అపోలో వన్‌టౌన్ 243001
ఆర్‌కె మెడికల్ హాల్(కర్నూలు హార్ట్ అండ్ బ్రైన్ సెంటర్) 255966
శ్రీ గాయత్రి మెడికల్స్, శ్రీనివాస టాకీస్ పక్కన 9885906664

జిల్లా పోలీసు సమాచారం

కర్నూలు రేంజ్ డిఐజి 9440627214
ఎస్పీ కార్యాలయం 225700
ఎ.ఎస్.పి 94407 95501
కర్నూలు డీఎస్పీ 9440795511
కంట్రోల్ రూం 100, 221001
కర్నూలు తాలుకా పోలీస్ స్టేషన్ 220093
ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ 246100
వన్ టౌన్ పోలీస్ స్టేషన్240012
టు టౌన్ పోలీస్ స్టేషన్ 220189
3వ పట్టణ పోలీస్ స్టేషన్ 277187
4వ పట్టణ పోలీస్‌స్టేషన్ 259462
నేర పరిశోధనా కేంద్రం (సీసీఎస్) 220033
ఉలిందకొండ పోలీస్ స్టేషన్ 237133

పెద్దాసుపత్రిలో నేటి ఓపీ

ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు రోగులకు చికిత్స చేస్తారు

ఓపీ నెం.	డిపార్టుమెంటు	డాక్టరు పేరు
09	జనరల్ మెడిసిన్	డా.సుధాకర్
14	జనరల్ సర్జరీ	డా.కృష్ణానాయక్
34,35	స్త్రీవ్యాధులు(గైనిక్)	డా.జ్యోతిర్మయి
17	చిన్నపిల్లల వ్యాధులు(పీడియాట్రిక్)	డా.జీఎస్.రామప్రసాద్
27	చెవి, ముక్కు, గొంతు(ఈఎన్‌టీ)	డా.శేషప్రసాద్
06	ఆర్థోపెడిక్(ఎముకల వ్యాదులు)	డా.రఘునందన్
25	చర్మవ్యాధులు,సుఖవ్యాధులు	డా.ఐసీ.రెడ్డి
31	దంతచికిత్స	డా.ఉషారాణి
29	అంటువ్యాధులు	డా.శ్రీకాంత్
30	మానసిక వ్యాధులు	డా.రంజిత్‌కుమార్
38	క్యాన్సర్	డా.ఉమామహేశ్వరరెడ్డి
05	న్యూరాలజి	డా.శ్రీనివాసులు
24	ప్లాస్టిక్‌సర్జరీ	డా.మంజులాబాయి
26	గ్యాస్ట్రోఎంట్రాలజి(జీర్ణాశయ వ్యాదులు)	డా.శంకర్‌శర్మ

వ్యవసాయ మార్కెట్ కమిటీ ధరలు

కర్నూలు

పంట	తక్కువ ధర	ఎక్కువ ధర
వేరుశనగ	రూ. 3460	రూ. 3925
ఆముదం	రూ. 4182	రూ. 4182
ఉల్లి	రూ. 790	రూ. 1900

ఫోన్ నం : 257204, 257661

ఆదోని

పత్తి	రూ.3369	రూ.5633
వేరుశనగ	రూ.2616	రూ.4969
ఆముదాలు	రూ.4167	రూ.4222

ఆదోని మార్కెట్ యార్డు కాల్ సెంటర్: 18004252699
ఫోన్: 08512-252620



తిరుమల సమాచారం

తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 27 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయింత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు– ఖాళీ లేవు
రూ.500 గదులు– ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం– ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం– ఖాళీ లేవు



సోమవారం ప్రత్యేక సేవ : విశేష పూజ

వాతావరణం

రానున్న 24 గంటల్లో పశ్చిమ తీరం, తెలంగాణలో అక్కడక్కడ, దక్షిణ చత్తీస్‌గఢ్‌లలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురవచ్చు. తూర్పు రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్, ఉత్తర తమిళనాడు, ఒడిశా, మధ్య, ఈశ్యాన భారతంలో అక్కడక్కడ ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది.

గరిష్టం కనిష్టం
30.4°/25.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.7	24.8
కోల్‌కతా	32.9	26.7
బెంగళూరు	26.5	21.0
ముంబై	29.8	25.2
చెన్నై	32.9	25.8

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
కాకినాడ	33.1/26.7	విజయవాడ	30.9/26.0
అనంతపురం	33.1/24.1	శ్రీకాకుళం	30.8/26.6
చిత్తూరు	33.0/26.2	విజయనగరం	30.8/26.6
తిరుపతి	33.0/26.2	కరీంనగర్	30.8/25.5
విశాఖపట్నం	31.8/27.6	గుంటూరు	30.4/25.0
నెల్లూరు	31.8/26.1	నిజామాబాద్	30.4/23.7
ఆదిలాబాద్	31.8/25.6	వరంగల్	30.3/25.0
నల్లగొండ	31.2/25.0	మహబూబ్‌నగర్	30.3/23.0
ఒంగోలు	31.1/26.6	హైదరాబాద్	30.2/23.0
కడప	31.1/25.0	రంగారెడ్డి	30.2/23.0
ఏలూరు	31.0/26.8	కర్నూలు	30.1/23.1
రాజమండ్రి	31.0/26.8	ఖమ్మం	29.8/21.6
తాడేపల్లిగూడెం	31.0/26.8	మెదక్	29.1/21.2

బుల్లితెర

W

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 నంద్యాల జడ్జిమెంట్
ఉ.07.30 నంద్యాల జడ్జిమెంట్
ఉ.09.00 నంద్యాల జడ్జిమెంట్
ఉ.09.30 నంద్యాల జడ్జిమెంట్
ఉ.10.00 నంద్యాల జడ్జిమెంట్
ఉ.10.30 నంద్యాల జడ్జిమెంట్
మ.12.00 నంద్యాల జడ్జిమెంట్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.30 పండగ వేళ
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్

ఉ.07.00 ప్రేమకు స్వాగతం
ఉ.09.30 శివశంకర్
మ.12.00 కార్తికేయ
సా.06.00 లడ్డూబాబు
రా.09.00 పంజా




మూవీస్ నౌ

ఉ.10.00 ఏలియన్స్ ఇన్ ద ఎటిక్
ఉ.11.50 రష్ అవర్ 3
సా.04.45 డాన్ ఆఫ్ ద డెడ్
సా.06.45 థోర్
రా.09.00 ద కంజ్యూరింగ్



హెచ్‌బీవో

ఉ.06.00 జోనా హెక్స్
ఉ.10.52 ద డార్క్ నైట్
మ.01.23 ఐపీ మ్యాన్ 3
సా.05.00 ద అకౌంటెంట్
రా.10.49 ద హ్యాంగోవర్-2



స్టార్ మూవీస్

ఉ.06.56 టర్బో
ఉ.08.47 ఇండిపెండెన్స్ డే
మ.01.22 చైనీస్ జోడియాక్
మ.03.46 ద అవెంజర్స్
సా.06.42 గూస్‌బమ్స్



మా మూవీస్

ఉ.07.00 ఆడవాళ్లే అలిగితే
ఉ.09.00 సోగ్గాడు
మ.12.00 షాపింగ్ మాల్
సా.05.00 నమో వెంకటేశ
రా.09.00 దేవరకొండ వీరయ్య



జీ క్లాసిక్

ఉ.06.17 కాళీచరణ్
ఉ.09.21 జిగ్రీ దోస్త్
మ.12.36 హైసీయత్
రా.07.00 కుందన్
రా.09.00 శేష్‌నాగ్

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : కర్నూలు టౌన్ - 99511 49182, రాజ్‌విహార్ - 97053 46981, అగ్రికల్చర్ -97053 46986, హాస్పిటల్-97053 46983, కొండారెడ్డి ఫోర్టు-9505880148, లీగల్ - 94408 75411, కల్చరల్ - 98493 67922, అర్బన్ - 99667 33904, ఓల్డ్‌సిటీ - 94927 86803, న్యూసిటీ - 94407 10153, సిటీ - 99514 04424, సీ క్యాంప్ - 81214 41029, కర్నూలు - 97053 48056, కర్నూలు(ఆర్‌యూ) - 98855 90542, కర్నూలు(వైఎస్‌ఆర్‌సర్కిల్) - 88011 83099



శివారులో దొంగల భయం

- పెరిగిపోతున్న చైన్‌స్నాచింగ్‌లు
- ఇళ్లకు కన్నాలు వేసి దొంగతనాలు
- పోలీసు ఔట్ పోస్టుతో సరిపెట్టిన అధికారులు






మాధవనగర్ ప్రధాన రహదారి

మాధవనగర్ (కల్లూరు) :

అర్బన్ పరిధి 20వ వార్డులోని శివారు కాలనీల్లో దొంగల భయం అధికంగా ఉంది. 2016–17 కాలంలో మూడు ప్రాంతాల్లో చైన్‌స్నాచింగ్ జరిగింది. ఎఫ్‌సీఐ కాలనీలో ఒక ఇంటికి కన్నం వేసి బీరువాలను సమీపంలోని పొలాల్లోకి తీసుకెళ్లి పగలగొట్టి అందులో ఉన్న సొమ్మును దోచుకెళ్లారు. ఈ ఘటన ఆ రోజుల్లో సంచలనం రేపింది. పోలీసు గస్తీ తక్కువగా ఉండటం, పోలీసు ఔట్ పోస్టు సక్రమంగా పనిచేయకపోవడంతో దొంగతనాలు ఎక్కువయ్యాయనే ఆరోపణలు వినిపించాయి. టెలికం నగర్‌లోని ఒక కిరాణం దుకాణంలో వస్తువులు కొనుగోలు చేసేందుకు వచ్చిన యువకులు.. ఓ మహిళ మెడలోని బంగారు గొలుసును లాక్కుని పరారయ్యారు. ఇలాంటి సంఘటననే ఆరోరానగర్‌లోనూ చోటుచేసుకుంది. కమలానగర్‌లో ఒక మహిళ నడుచుకుంటూ వెళ్తుండగా ద్విచక్ర వాహనంపై వచ్చిన యువకులు.. బంగారు గొలుసును లాక్కొని పరారయ్యారు. ఈ మూడు సంఘటనలు పట్టపగలే జరిగాయి. చైన్ స్నాచింగ్‌ల నివారణకు పోలీసు ఔట్ పోస్టును పునరుద్ధరించి రాత్రి సమయంలో పోలీసు గస్తీని రెగ్యులర్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

పోలీసు ఔట్‌పోస్టును పునః ప్రారంభించాలి



డాక్టర్స్ కాలనీలో పోలీసు ఔట్ పోస్టు ఏర్పాటు చేశారు. కొంత కాలం పనిచేసిన తరువాత సిబ్బంది కొరతతో మూసేశారు. కాలనీల్లో తాళాలు వేసిన ఇళ్లలో దొంగతనాలు జరిగేవి. పగటి పూట నడుచుకుంటూ వెళ్లే మహిళల మెడలోని బంగారు గొలుసులను దోచుకెళ్లారు. ఇళ్లకు కన్నం వేసి దొంగతనం చేశారు. వెంటనే పోలీసు ఔట్ పోస్టును పునః ప్రారంభించాలి.

– రామకేశవరెడ్డి, మాధవనగర్

నేమ్ బోర్డులు ఏర్పాటు చేయాలి



ప్రధాన రహదారి పక్కన ఉన్న శ్రీనగర్ కాలనీ బోర్డును, మాధవనగర్ బోర్డులను రోడ్డు వైండింగ్‌లో తొలగించారు. మున్సిపల్ అధికారులు మళ్లీ కాలనీలో బోర్డులను ఏర్పాటు చేయలేదు. ఇలాగే వార్డులోని అన్ని కాలనీలకు నేమ్ బోర్డులు ఏర్పాటు చేయాలి.

– పల్లె రఘునాథ్‌రెడ్డి, శ్రీనగర్ కాలనీ

చర్యలు తీసుకుంటాం

డాక్టర్స్ కాలనీలో ఉన్న పోలీసు ఔట్ పోస్టు ప్రస్తుతం పనిచేయడం లేదు. పోలీసు సిబ్బంది గణేశ్ నిమజ్జనం కార్యక్రమాలకు బందో బస్తు వెళ్లారు. శివారు కాలనీల పరిస్థితులను జిల్లా ఎస్పీ గోపినాథ్ జట్టి దృష్టికి తీసుకెళ్లి ఔట్ పోస్టు పునః ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటాం.

– శ్రీనివాసరావు, త్రిటౌన్ సీఐ

అనాథ పిల్లలకు అన్నదానం



కర్నూలు : వినాయక ఉత్సవాల సందర్భంగా ఏపీ ఎస్పీ కర్నూలు రెండవ పటాలం గణేష్ ఉత్స కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం అనాథ పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మరియడాన్, విజ్ఞాన పీఠం, అరాక్షిత శిశు మందిరం ఆశ్రమం, రక్షిత అంధుల ఆశ్రమంలో ఉన్న అనాథలు, అంధులకు సబ్బులు, పేస్టులు, టవాళ్లతో పాటు భోజనం, ఫలాహారం అందజేశారు. స్థానిక పటాలంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కమాండెంట్ సి.హెచ్.శామ్యూల్ జాన్ అతిథిగా హాజరయ్యారు. పటాలం అసిస్టెంట్ కమాండెంట్ ఎన్.వి.ఎస్.మూర్తి, ఆర్‌ఐలు రామకృష్ణయ్య, నరసింహుడు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సాఫ్ట్‌బాల్ క్రీడలో రాణించాలి



క్రీడాకారులతో అసోసియేషన్ సభ్యులు

కర్నూలు (టౌన్) : సాఫ్ట్‌బాల్ క్రీడలో జిల్లా క్రీడాకారులు రాణించాలని సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎస్వీ గంగాధర్‌గౌడ్ పిలుపునిచ్చారు. స్థానిక స్పోర్ట్స్ అథారిటీ ఔట్‌డోర్ స్టేడియంలో ఆదివారం జిల్లా సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ జట్టుకు ఎంపికైన బాలబాలికలకు క్రీడాదుస్తులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు సెప్టెంబర్ 1 నుంచి 3 వరకు ఒంగోలులో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనాలన్నారు. ఈనెల 28 నుంచి స్థానిక ఔట్‌డోర్ స్టేడియంలో కోచింగ్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి టి. గంగాధర్, పీఈటీలు సుబాని, కల్యాణి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

కల్లూరు: బొల్లవరం గ్రామ సమీపంలోని కర్నూలు–అనుగొండ మార్గంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకరు మృతి చెందారు. అనుగొండ గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు కుమారుడు వెంకట్రాముడు (22) కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డులో హమాలీ పనులు చేసేవాడు. మోటార్ బైక్‌పై వెళ్తుండగా వేరొక బైక్ ఢీకొంది. తీవ్ర గాయాలై ఆ యువకుడు మృతి చెందారు. ఉలిందకొండ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

దైవభక్తిని అలవర్చుకోవాలి



కర్నూలు (టౌన్): యువత దైవభక్తిని అలవర్చుకోవాలని దైవ సందేశకులు బ్రదర్ కె. చేతన్ ప్రమోద్ అన్నారు. స్థానిక కోల్స్ సెంటీనియల్ తెలుగు బాప్టిస్టు యూత్ విభాగం ఆధ్వర్యంలో యువజన ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో చర్చి యూత్ అధ్యక్ష, కార్యదర్శులు ఆర్. నిఖిల్ మనోజ్, రోహిత్ షబుయేల్, చర్చి పాస్టర్లు పాల్గొన్నారు.

కడప ఎంపీ జన్మదిన వేడుకలు



వృద్ధురాలికి కేక్ తినిపిస్తున్న మద్దయ్య

కర్నూలు సీక్యాంప్ : కడప ఎంపీ అవినాశ్‌రెడ్డి జన్మదిన వేడుకలను వైఎస్‌ఆర్‌సీపీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఇందిరాగాంధీనగర్‌లో ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ మద్దయ్య కేక్ కట్ చేసి వృద్ధులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఇందిరాగాంధీనగర్ యూత్ రాజేష్, పాస్టర్ రవికుమార్, రాజశేఖర్, రాజగోపాల్, క్రాంతి, ప్రదీప్, అనీల్, కేశవ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

కర్నూలులో నీట్, జేఈఈ మెయిన్స్ పరీక్ష నిర్వహించాలి



గౌరు వెంకటరెడ్డి దంపతులకు వినతిపత్రం ఇస్తున్న సాధన కమిటీ సభ్యులు

కర్నూలు(కొండారెడ్డి ఫోర్టు) : జిల్లా నలుమూలల నుంచి వేలాది మంది విద్యార్థులు హాజరయ్యే నీట్, జేఈఈ మెయిన్స్ పరీక్షలకు కర్నూలును సెంటర్‌గా ఏర్పాటు చేయాలని నీట్, జేఈఈ పరీక్షల కేంద్ర సాధన సమితి గౌరవ సలహాదారుడు కే.చెన్నయ్య డిమాండ్ చేశారు. ఆదివారం కమిటీ ఆధ్వర్యంలో పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు గౌరు వెంకటరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. కర్నూలులో పరీక్ష కేంద్రం ఏర్పాటుతో ఆరు జిల్లాల విద్యార్థులకు అందు బాటులో ఉంటుందన్నారు. ప్రస్తుతం ఇక్కడి విద్యార్థులు పరీక్షల రాసేందుకు హైదరాబాద్, విజయవాడ తదితర సుదూర ప్రాంతాలకు వెళ్లి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయాన్ని ప్రజాప్రతిని ధులు గమనించి కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి మాట్లాడుతూ సమస్యను ప్రతిపక్ష నేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి కేంద్రానికి లేఖ రాయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సభ్యులు పి.లింగేశ్వరరెడ్డి, నరసింహ, ప్రసాద్‌శర్మ, ఎల్లాగౌడ్, మురళీ చౌదరి పాల్గొన్నారు.

30న ఆర్‌యూలో జాతీయ సెమినార్

కర్నూలు(ఆర్‌యు) : రాయలసీమ యూనివర్సిటీలో ఈ నెల 30వ తేదీ నుంచి రెండు రోజులపాటు జాతీయ సెమినార్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ఫిజిక్స్, ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో జరుగనుంది. సెమినార్‌కు ముఖ్య అతిథులుగా అమరావతి ఎస్‌ఆర్‌ఎమ్ యూనివర్సిటి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ డి.నారాయణరావు, కాకతీయ యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ ఆర్.సాయన్న పాల్గొంటున్నారు. ఈ సంద ర్భంగా ఫిజిక్స్, ఎలక్ట్రానిక్స్ రంగాలలో రాబోయే విప్లవాత్మకమైన మార్పుల గురించి చర్చించి పరిశోధనలను ఆవిష్కరిస్తారు. రెండవ రోజు 31న భౌతికశాస్త్ర ఆచార్యులు పుణ్యశేషుడు పదవీ విరమణ సందర్భంగా ఆయనను సత్కరించి, వీడ్కోలు సమావేశం నిర్వహించనున్నారు.

హక్కులను పరిరక్షించుకోవాలి

- అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సర్ఫరాజ్ నవాజ్



మాట్లాడుతున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సర్ఫరాజ్ నవాజ్

కర్నూలు (ఓల్డ్‌సిటీ): యునాని వైద్యులు హక్కులను పరిరక్షించుకోవా ల్సిన అవసరం ఉందని ఏపీ యూనాని డాక్టర్స్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ సర్ఫరాజ్ నవాజ్ అన్నారు. ఆదివారం స్థానిక హక్ యునాని మెడికల్ కళాశాలలో అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నవాజ్ మాట్లాడుతూ యునాని వైద్యులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఎన్‌ఆర్‌హెచ్‌ఎం, ఆర్‌బీఎస్‌కే స్కీముల్లో నియమించాలని కోరారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి ప్రజల్లో యునాని వైద్యంపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

ప్రైవేట్ కళాశాల అఫ్లియేషన్ ఫీజు తగ్గింపు

బనగానపల్లె రూరల్ : ప్రైవేట్ కళాశాల 2016–17సంవత్సరానికి సంబం ధించిన అఫ్లియేషన్ ఫీజును విద్యాశాఖ మంత్రి 50 శాతానికి తగ్గించినట్లు ఏపీ ప్రైవేట్ జూనియర్ కళాశాల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ఏపీజే ఎంఏ) జిల్లా అధ్యక్షుడు దామెర్ల సురేష్ ఆదివారం తెలిపారు. అలాగే ఈ నెల 26న కాకినాడలో జరిగిన ఏపీజేఎంఏ సమావేశంలో రూ.20 వేల ఫైన్ కూడా లేకుండా ఈ నెల 31వ తేదీ వరకు ప్రభుత్వం గడువు పెంచిందని, ప్రైవేట్ కళాశాల యాజమాన్యలు గడువు లోపు ఫీజు చెల్లించి ఏపీజేఎం ఏకు సహకరించాలని దామెర్ల సురేష్ తెలిపారు.

నవరత్నాలతో అన్ని వర్గాలకు న్యాయం

- వైఎస్సార్‌సీపీ కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త మురళీకృష్ణ
- అట్టహాసంగా నవరత్నాల సభ
- అధికార పార్టీ నేతల అరాచకాలను దీటుగా ఎదుర్కొందాం



మాట్లాడుతున్న వైఎస్‌ఆర్‌సీపీ కోడుమూరు సమన్వయకర్త మురళీకృష్ణ

కర్నూలు సీక్యాంప్ :

వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటిం చిన నవరత్నాల పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం సమకూ రుతుందని ఆ పార్టీ కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త ముర ళీకృష్ణ అన్నారు. ఆదివారం వెంకట రమణ కాలనీలోని కె.కె. ఫంక్షన్‌హాల్‌లో నవరత్నాల సభ నిర్వహించారు. ఈ కార్య క్రమానికి నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి పెద్ద సంఖ్యలో ఆ పార్టీ శ్రేణులు హాజరయ్యారు. ముందుగా పత్తికొండ మాజీ సమన్వయకర్త దివంగత చెరుకులపాడు నారాయణరెడ్డికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మురళీకృష్ణ మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు ప్రతీ కార్యకర్త కృషి చేయాలని పిలుపు నిచ్చారు. విద్య, వైద్యం, సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు అందేలా పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాలను రూపొందించారన్నారు. గ్రామీణ స్థాయి వరకూ ఈ అంశాలను తీసుకెళ్లి ప్రజలకు వివరించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అలాగే నియోజకవ ర్గాన్ని సస్యశ్యామలం చేసేందుకు జగన్ ప్రభుత్వం ఏర్ప డిన వెంటనే గుండ్రేవుల ప్రాజెక్టును పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. అక్రమార్కుల కుట్రలను ప్రతిఘటించి



హాజరైన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు

రాజన్న రాజ్యానికి స్వాగతం పలికేందుకు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి హాజరైన ఆ పార్టీ నాయకులు పలు అంశాలపై మాట్లాడారు. వారి మాటల్లోనే....

గుండ్రేవులతో సస్యశ్యామలం

గుండ్రేవుల ప్రాజెక్ట్ నిర్మిస్తే దాదాపు నాలుగు మండలాల ప్రజలకు తాగు, సాగు నీటికి ఇబ్బంది ఉండదు. నంద్యాల ఎన్నికల ప్రచారంలో పార్టీ అధినేత వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి గుండ్రేవులను నిర్మించి తీరు తామని స్పష్టం చేశారు. అదే జరిగితే వైఎస్సార్‌సీపీ ప్రజల గుండెల్లో చిరస్థా యిగా నిలిచిపోతుంది.

– మునగాలపాడు వెంకటేశ్వర్లు

కేసులకు భయపడేది లేదు

అధికార పార్టీ నేతల బెదిరింపు లకు, అక్రమ కేసులకు జడిసే ప్రస క్తేలేదు. ఇక నుంచి నవరత్నాల గురించి గ్రామాల్లో ప్రజలకు తెలియ జేస్తాం. వాటి వల్ల కలిగే ప్రయోజ నాలు అందరికీ చెబుతాం.

–భాస్కర్ ఈ.తాండ్రపాడు

నవరత్నాలు జనరంజకంగా ఉన్నాయి

వైఎస్సార్‌సీపీ అధినేత ప్రకటించిన నవరత్నాలు జనరంజకంగా ఉన్నాయి. వాటి ద్వారా అన్ని వర్గాల ప్రజలకు బాగు జరుగుతుంది. ఇప్ప టికే చాలా గ్రామాల్లో వాటిపై చర్చలు జరుగు తున్నాయి. చంద్రబాబుకు ఇలాంటి మంచి ఆలోచనలు రావు.

– వసుపల నాగరాజు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు

హామీల సంగతి మరచిపోయాడు

ఎన్నికల ప్రచారంలో అన్ని వర్గాలకు హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా మీన మేశాలు లెక్కించడం చంద్రబాబుకే చెల్లింది. ఆయన ఆచరణ సాధ్యంకాని హామీలు ఇచ్చాడు. మా అధి నేత ప్రకటించిన నవరత్నాలు కచ్చితంగా అమలు చేసి తీరుతాడు.

– అబ్దుల్లా

పత్తికొండ కోర్టును సందర్శించిన జిల్లా జడ్జి

పత్తికొండ టౌన్ : పత్తికొండ జూనియర్ సివిల్‌జడ్జి కోర్టును రెండవ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి ఎన్.శ్రీనివాసరావు ఆదివారం సందర్శించారు. గత నెలలో జిల్లా జడ్జి అనుపమ చక్రవర్తి ఇక్కడికి వచ్చిన సంద ర్భంగా స్థానికంగా నెలకొన్న సమస్యలు పరి ష్కరించాలని విజ్ఞప్తి చేస్తూ న్యాయవాదులు వినతిపత్రం అందజేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు సమస్యలపై నివేదిక ఇవ్వాలని జిల్లా జడ్జి అనుపమ చక్రవర్తి రెండవ అద నపు జిల్లా సెషన్స్ జడ్జి శ్రీనివాసరావును ఆదేశించారు. అందులో భాగంగానే జడ్జి ఎన్. శ్రీనివాసరావు స్థానిక కోర్టు ఆవరణమంతా పరిశీలించారు. న్యాయవాదులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. కోర్టు ఆవరణలో అపరిశుభ్ర వాతావరణం నెలకొందని, చిన్నపాటి వర్షం వచ్చినా నీరు నిలిచిపోతోందని, సిమెంట్‌రోడ్డు వేయాలని న్యాయవాదులు కోరారు. అలాగే సెకండ్ అడిషనల్ మెజి స్టేట్ కోర్టును పాత పోలీస్‌స్టేషన్ భవనంలో నిర్వహిస్తున్నా మని, ఈ రెండు కోర్టులకు మధ్య అడ్డుగా ఉన్న ప్రహరీని



న్యాయవాదులతో మాట్లాడుతున్న జడ్జి శ్రీనివాసరావు

తొలగించి, ఒకే కాంపౌండ్‌లో ఉండేలా చూడాలని కోరారు. అనంతరం బార్‌అసోసియేషన్ కార్యాలయంలో జడ్జిని న్యాయవాదులు మర్యాదపూర్వకంగా శాలువ, పూలమా లతో సత్కరించారు. కార్యక్రమంలో ఆదోని ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్‌జడ్జి కేపీ సాయిరాం, పత్తికొండ జూనియర్ సివిల్‌జడ్జి ఎం. అబ్దుల్‌జలీల్, బార్‌అసోసియే షన్ అధ్యక్షుడు మాచాని సోమప్ప, న్యాయవాదులు సురేష్ కుమార్, గోపాల్‌రెడ్డి, లక్ష్మన్న, బద్రీనారాయణ, మైరా ముడు తదితరులు పాల్గొన్నారు.

బయోమెట్రిక్ అమలులో లోపాలు

- బీసీ వసతి గృహ సంక్షేమాధికారుల సంఘం

కర్నూలు(అర్బన్) : ప్రభుత్వం ఏర్పాటు చేసిన బయో మెట్రిక్ విధానం అమలులో అనేక లోపాలు ఉన్నాయని వసతి గృహ సంక్షేమాధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు పాలేగార్ సత్యనారాయణ రాజు అన్నారు. ఆదివారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బయోమెట్రిక్ అమ లులో లోపాల గురించి వివరించారు. 3 నుంచి 6వ తరగతి వరకు విద్యార్థుల వేలిముద్రలు, కంటిపాప లను బయోమెట్రిక్ మిషన్లు స్వీకరించడం లేదన్నారు. అలాగే 12 అంకెలు గల ఆధార్ నెంబర్‌ను 3,4,5 తర గతులకు చెందిన విద్యార్థులు గుర్తుంచుకోవడం కష్టంగా ఉందని, ట్యాబుల్లో బ్యాటరీ 20 శాతంలోపు ఉంటే ఉపయోగించ కూడదని వివరించారు. విద్యా ర్థులకు ఆధార్ నెంబర్‌తో కాకుండా నేరుగా వేలిము ద్రలు స్వీకరించే విధంగా చర్యలు చేపట్టాలని పాలేగార్ సత్యనారాయణ కోరారు.

విద్యను వ్యాపారం చేసేందుకు కుట్ర

- యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామశేషయ్య

నూనెపల్లె : ప్రభుత్వం విద్య వ్యవ స్థను వ్యాపారం చేసేందుకే కుట్ర పన్నుతోందని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామ శేషయ్య అన్నారు. ఆదివారం ఫ్యాప్టో ఆధ్వ ర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశాన్ని ని ర్వహించారు. ఈ సందర్భంగా రామ శేషయ్య మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలకు ప్రభుత్వం తొత్తుగా వ్యవ హరిస్తోందన్నారు. అందులో భాగం గానే స్వయం పోషక స్వతంత్ర పాఠ శాల చట్టం 2017ను రూపొందించి దన్నారు. చట్టం తయారు చేసేప్పుడు నిపుణులతో చర్చించకుండా ఏకప క్షంగా వ్యవహరించిందని మండిప డ్డారు. ఈ చట్టం వల్ల ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలు మనుగడ సాధించడం కష్టమన్నారు. పేద, మధ్యతరగతి విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్రలో భాగమే ఈ తతంగమన్నారు. ఎస్టీయూ నాయ కులు సుబ్బరాయుడు మాట్లాడుతూ కార్పొరేట్ విద్యాసంస్థలు ఇష్టాను సారంగా ఫీజులు వసూలు చేస్తు న్నారని ఆందోళన వ్యక్తం చేశారు. చట్టం అమలులోకి వస్తే ప్రభుత్వ పాలన నామమాత్రం అవుతుందని, కార్పొరేట్ దోపిడీ మితిమీరుతుందని పేర్కొన్నారు. యూటీఎఫ్ జిల్లా కార్య దర్శి జాకీర్ మాట్లాడుతూ 1982లో రూపొందించిన విద్యాహక్కు చట్టా నికి, విద్యా హక్కు చట్టం –2010కి విఘాతం కలిగించేందుకే నూతన చట్టాలు రూపొందించడం సరికాద న్నారు. ప్రభుత్వం అమలు చేసిన నూతన చట్టాన్ని రద్దు చేయకపోతే ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో యూటీఎఫ్ నా యకులు సాంబశివుడు, మధుబాబు, యూటీఎఫ్ నాయకులు బాలస్వామి, శ్రావణ్, వెంకటేశ్వర్‌రెడ్డి, లోకేష్, శ్రీరాములు, నాగార్జున పాల్గొన్నారు.

29న కలెక్టరేట్ ఎదుట నిరసన దీక్ష



ఎమ్మిగనూరు రూరల్ : నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానంను అమలు చేయాలని కోరుతూ ఈ నెల 29న కలెక్టరేట్ ఎదుట నిరసన దీక్షను చేపడుతున్నట్లు ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్య క్షుడు బసవరాజు తెలిపారు. ఆదివారం స్థానిక ఎస్ టీయూ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించు కున్న ఉపాధ్యాయ, ఉద్యోగులు పెన్షన్ సౌకర్యం ఒక్క వేటుతో ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ఈ నెల 29న చేపట్టే నిరసన దీక్షకు పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయ, ఉద్యోగులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

సంక్షేమంపై ఇంటెలిజెన్స్ ఆరా!

- వసతి గృహాల్లోని విద్యార్థుల హాజరుపై దృష్టి
- సరుకుల ఖర్చుపై వివరాల సేకరణ
- వివరాల కోసం ప్రత్యేక ఫార్మాట్

కర్నూలు(అర్బన్):

జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వసతి గృహాలపై ఇంటెలిజెన్స్ శాఖ ఆరా తీస్తోంది. ఇందుకు సంబంధించి ఆయా వసతి గృహాల్లోని సమాచారం కోసం ప్రత్యేకంగా ఒక ఫార్మాట్‌ను రూపొందించి ఆయా సంక్షేమ శాఖలకు పంపింది. ఈ ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభం అయినప్పటి నుంచి ఇప్పటి వరకు పలు అంశాలకు సంబంధించి పూర్తి సమాచారాన్ని పంపాలని కోరింది. ఈ నేపథ్యంలోనే ఆయా సంక్షేమ శాఖలు హడావిడిగా కోరిన సమాచారాన్ని పంపే పనిలో నిమగ్నమయ్యాయి.



బీసీ బాలికల వసతి గృహంలో భోజనం చేస్తున్న విద్యార్థినులు

అక్రమాల నేపథ్యంలోనే..

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల నిర్వహణకు సంబంధించి రాష్ట్రంలోని పలు జిల్లాల్లో అక్రమాలు వెలుగు చూస్తున్న దృష్ట్యా ఇంటెలిజెన్స్ వర్గాలు జిల్లాలోని వసతి గృహాలకు చెందిన సమాచారాన్ని కోరినట్లు తెలుస్తోంది. జిల్లాలోని అన్ని వసతి గృహాల్లో విద్యార్థుల హాజరును బయోమెట్రిక్ మిషన్లు, ఐరిష్ ద్వారా నమోదు చేయాలని ఇప్పటికే ఆయా సంక్షేమ శాఖలు స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేశాయి. అయితే మిషన్లలో నాణ్యత లేకపోవడంతో పాటు పలు సాంకేతిక కారణాల వల్ల పలు వసతి గృహాల్లో విద్యార్థుల హాజరును మాన్యువల్‌గానే నమోదు చేస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే విద్యార్థుల హాజరుపై ప్రత్యేక దృష్టి సారించి పూర్తి వివరాలు పంపాలని కోరింది.

వివరాలు ఇచ్చేందుకు జంకుతున్న వార్డెన్లు..

ఇంటలిజెన్స్ వర్గాలు రూపొందించిన ఫార్మాట్‌లో తమ వసతి గృహాలకు సంబంధించిన పూర్తి వివరాలను అందించేందుకు పలువురు వార్డెన్లు జంకుతున్నట్లు తెలుస్తోంది. పలు వసతి గృహాల్లో రికార్డుల పరంగా ఉన్న విద్యార్థుల హాజరుకు, వాస్తవంగా హాస్టల్ ఉన్న హాజరుకు వ్యత్యాసం ఉన్న దృష్ట్యా, ఫార్మాట్‌లో కోరిన విధంగా వివరాలను ఇస్తే భవిష్యత్తులో ఇరుక్కుపోతామనే భయంతో వివరాలు ఇచ్చేందుకు జాప్యం చేస్తున్నట్లు సమాచారం. విద్యార్థుల హాజరులో వ్యత్యాసం ఉంటే ప్రభుత్వం సరఫరా చేసే బియ్యం, టెండర్ ద్వారా సరఫరా అయ్యే ఇతర సరుకుల్లో కూడా తేడా వచ్చే అవకాశం ఉన్నందున వారు వివరాలు అందించేందుకు సంశయిస్తున్నట్లు తెలుస్తోంది.

వివరాలు పంపుతున్నాం ...



ఇంటెలిజెన్స్ అధికారులు కోరిన మేరకు బీసీ వసతి గృహాలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని పంపేందుకు అన్ని చర్యలు తీసుకున్నాం. జిల్లాలోని అందరు ఏబీసీడబ్ల్యూఓలు, వార్డెన్లకు తెలియజేసి సమాచారాన్ని తెప్పించుకున్నాం. ఫార్మాట్‌లో పొందుపరిచిన అంశాలకు సంబంధించి ప్రీమెట్రిక్, పోస్టు మెట్రిక్ వసతి గృహాలకు చెందిన సమాచారాన్ని ఈ నెల 28న పంపుతాం.

– బీ సంజీవరాజు, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి

ఫార్మాట్‌లోని అంశాలు

- వసతి గృహం ఏ ప్రాంతంలో ఉంది ?
- వసతి గృహ సంక్షేమాధికారి పేరు ?
- వసతి గృహాల్లో రికార్డుల పరంగా విద్యార్థుల సంఖ్య ?
- ప్రస్తుతం వసతి గృహంలో ఉన్న విద్యార్థుల వివరాలు ?
- సరుకుల కొనుగోలుకు వార్డెన్లు ఎంత మొత్తం క్లెయిమ్ చేసుకున్నారు ?
- వాస్తవంగా విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సరుకుల కొనుగోలుకు అయిన ఖర్చు ?
- బయోమెట్రిక్ మిషన్ల ద్వారా హాజరు నమోదు చేస్తున్నారా? లేదా?

మట్టిమిద్దెలు కూలి ఇద్దరు మృతి



వృద్ధురాలి మృతదేహాన్ని వెలికి తీస్తున్న మనువరాలు

బండిఆత్మకూరు / కోడుమూరు రూరల్ : మట్టిమిద్దెలు కూలి బండిఆత్మకూరులో ఒకరు, కోడుమూరులో మరొకరు మృతిచెందారు. వివరాలిలా ఉన్నాయి.. బండి ఆత్మకూరులో వెంకటమ్మ(89)కు ఒక కుమారుడు నాగన్నతో పాటు నలుగురు మనువరాళ్లు ఉన్నారు. వారందరూ వేర్వేరుగా నివాసం ఉంటున్నారు. అయితే వెంకటమ్మ కొద్ది రోజుల క్రితం మనువరాలైన రాజేశ్వరి ఇంట్లో ఉండేది. అయితే వెంకటమ్మ తాను ఎన్నో ఏళ్లుగా నివాసమున్న తన సొంతింటికి పంపించాలని కోరింది. దీంతో ఆమె కోరిక మేరకు ఆ ఇంటిలో ఉంచారు. వెంకటమ్మ ఉంటున్న మట్టిమిద్దె నాలుగురోజులుగా కురుస్తున్న వర్షాలకు బాగా నానింది. ఈ క్రమంలో ఆదివారం తెల్లవారు జామున ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో మంచంపై పడుకున్న వృద్ధురాలు మట్టిలో కూరుకుపోయింది. తెల్లవారిన తర్వాత సమాచారం తెలియడంతో మనవరాలు రాజేశ్వరి వచ్చి మట్టిని తొలగించి మృతదేహాన్ని బయటకు తీసింది. మృతురాలి కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ విష్ణు నారాయణపేర్కొన్నారు. మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందించేందుకు కృషి చేస్తానని తహసీల్దార్ సుధాకర్ తెలిపారు.

కోడుమూరులో వృద్ధుడు..



మండల కేంద్రంలోని కొమ్మసానిగేరిలో మట్టి మిద్దె కూలడంతో గుంటెప్ప (82) అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి. గుంటెప్పకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలున్నారు. కుమారులు పెద్ద రంగన్న, చిన్న రంగన్నలు, మహబూబ్‌నగర్‌లో పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుండగా, వృద్ధుడు ఒక్కడే పాత ఇంటిలో నివాసముంటున్నాడు. శనివారం రాత్రి కురిసిన భారీ వర్షం దాటికి మిద్దె తడిసిపోయి ఇంటిలో నిద్రిస్తున్న గుంటెప్పపై పడడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. తహసీల్దార్ రామకృష్ణ, ఎస్‌ఐ మహేష్‌కుమార్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఆ యువకుల సాహసం బాలుడి ప్రాణం కాపాడింది..





బాలుడితో సర్దార్ వుశేన్, నాగేష్, కుందరవాగులో కొట్టుకుపోతున్న బాలుడుని రక్షిస్తున్న దృశ్యం

ఉయ్యాలవాడ : వాగులో కొట్టుకుపోయిన ఓ బాలుడు ఇద్దరు యువకుల సాహసంతో సురక్షితంగా బయటపడిన సంఘటన ఆదివారం ఇంజేడులో చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. సంజామల మండలం ఆర్.లింగందిన్నె గ్రామానికి చెందిన లింగన్న కుటుంబ సభ్యులు ఆళ్లగడ్డలో జరిగే పుట్టు వెంటుకల శుభకార్యానికి బయలుదేరారు. మండలంలోని ఇంజేడు వద్ద కుందరవాగు వంతెన దాటుతున్న సమయంలో లింగన్న కుమారుడు లింగమయ్య(6వ తరగతి విద్యార్థి) కాలి పాదరక్షలు జారిపోవడంతో వాటిని పట్టుకునేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు కుందరవాగులో పడ్డాడు. తండ్రి, కుమారుడు, బంధువులు గట్టిగా కేకలు వేయడంతో పక్కన్నే పొలాల్లో ఉన్న ఇంజేడు గ్రామానికి చెందిన సర్ధార్ వుశేన్, నాగేష్‌లు వాగులోకి దూకి ముళ్ల పొదల మధ్య వున్న బాలుడిని ఒడ్డుకు తీసుకువచ్చారు. దీంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

మత్తులో కిందపడి యువకుడు మృతి



కర్నూలు : నగరంలోని ఎర్రబురుజులో నివాసముంటున్న శంకరయ్య కుమారుడు ఎర్రపోగు ప్రసన్న కుమార్ (21) అతిగా కల్లుతాగి మత్తులో కిందపడి మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి.. 10వ తరగతి వరకు చదువుకున్న ప్రసన్న కుమార్ ఫ్లెక్సీ తయారీ కేంద్రంలో పని చేసేవాడు. శనివారం రాత్రి పాతబస్తీలోని కింగ్ మార్కెట్ కల్లుపెంటలో కల్లుతాగి ఇంటికి వెళ్తూ కిందపడి గాయపడ్డాడు. సోదరుడు ప్రసాద్‌కు విషయం తెలియడంతో వెంటనే ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తల్లి శంకరమ్మ ఫిర్యాదు మేరకు ఒకటవ పట్టణ ఏఎస్‌ఐ ఇబ్రహీం కేసు విచారణ చేపట్టారు.

ప్రీతిబాయి కుటుంబాన్ని ఆదుకుంటాం

- జిల్లా కలెక్టర్ సత్యనారాయణ
- ఎస్పీతో కలసి కట్టమంచి స్కూల్ తనిఖీ

కర్నూలు(అగ్రికల్చర్)/కర్నూలు (కొండారెడ్డి ఫోర్ట్) : కట్టమంచి స్కూల్‌లో మరణించిన ప్రీతిబాయి కుటుంబాన్ని చట్ట ప్రకారం అదుకుంటామని జిల్లా కలెక్టర్ ఎస్.సత్యనారాయణ తెలిపారు. ఆదివారం ఆయన జిల్లా ఎస్పీ గోపీనాథ్ జట్టీతో కలసి కట్టమంచి స్కూల్‌ను సందర్శించారు. ఆత్మహత్య చేసుకున్నట్లుగా భావిస్తున్న గది, అందులోని ఫ్యాన్‌ను పరిశీలించారు. పాఠశాలలోని వివిధ విభాగాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన విదార్థి మృతికి సంబంధించి ఇప్పటికే పాఠశాల యాజమాన్యంపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కేసులో ఎవరినీ అరెస్టు చేయలేదన్నారు. విచారణకు కర్నూలు ఆర్‌డీఓ, డీఈఓ, సాంఘిక సంక్షేమ శాఖ డీడీతో త్రీమెన్ కమిటీ ఏర్పాటు చేశామని, దీనిని తాజాగా ఐదుగురు సభ్యుల కమిటీగా మార్పు చేశామని, ఇందులో గైనకాలజిస్ట్, ప్రజా సంఘాల నుంచి ఒకరిని సభ్యులుగా నియమించినట్లు తెలిపారు. ఈ కమిటీ ఇచ్చిన రిపోర్టు ఆధారంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



కట్టమంచి స్కూల్‌ను తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్ సత్యనారాయణ, ఎస్పీ గోపీనాథ్ జట్టి, అధికారులు

వర్షాలు వ్యవసాయానికి అనుకూలం..

జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తుండటం పట్ల కలెక్టర్ సత్యనారాయణ హర్షం వ్యక్తంచేశారు. మూడు రోజుల నుంచి జిల్లా వ్యాప్తంగా వర్షాలు పడుతుండటం వల్ల పంటలు పూర్తిగా కోలుకుంటున్నాయని పేర్కొన్నారు. నీటి సమస్య, పశుగ్రాసం కొరతను అధిగమించే అవకాశం ఏర్పడిందని తెలిపారు. ఎన్నికల కోడ్ ఈ నెల 31తో ముగుస్తుందని, ఆ తర్వాత పల్లెపిలుపు కార్యక్రమం యథావిధిగా జరుగుతుందన్నారు. పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని వివరించారు.



నిరసన తెలుపుతున్న న్యాయపోరాట కమిటీ నాయకులు

జనార్దన్‌రెడ్డి, కుమారులను అరెస్టు చేయాలి

కర్నూలు (న్యూసిటీ) : కట్టమంచి రామలింగారెడ్డి స్కూల్‌లో విద్యార్థిని ప్రీతిబాయి ఆత్మహత్యకు కారకులైన స్కూల్ అధినేత జనార్దన్‌రెడ్డి, ఆయన కుమారులను అరెస్టు చేయాలని ప్రతిబాయి న్యాయ పోరాట కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం కలెక్టరేట్ ఎదుట రెండో రోజు నోటికి నల్లగుడ్డను అడ్డంగా కట్టుకొని నిరసన చేశారు. కార్యక్రమంలో నాయకులు పట్నం రాజేశ్వరి, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ కుమార్ శ్రీరాములు, కారుమంచి, గుండాల నాయక్, ఆర్. చంద్రప్ప, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

గణనాయకా..

అంతటా గణపతి బప్పా మోరియా నినాదాలు మారుమోగుతున్నాయి. మహా గణపతిం.. మనసా స్మరామి, విఘ్న రాజా వినాయకా.. నమోనమామి, జైజై గణేశా.. జయములివ్వు గణేశా.. అంటూ భక్తులు ఆధ్యాత్మిక సంబరంలో మునిగితేలుతున్నార[illegible] ఏక దంతుడు ఊరూవాడను ఏకం చేశాడు. గణపతి నవరాత్ర[illegible] సందర్భంగా వినాయక మంటపాల్లో కొలువు దీరిన బొజ్జగణ[illegible] లను భక్తి శ్రద్ధలతో పూజిస్తున్నారు. నిర్వాహకులు ప్రత్యేక పూ[illegible] అన్నదాన కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు చేపడుతు[illegible] చవితి ఉత్సవాలు ప్రారంభమై మూడు రోజులు కావడంతో ప[illegible] ప్రాంతాల్లో నిమజ్జన కార్యక్రమం షురూ అయ్యింది. జిల్లాలో [illegible] కూరు, కోవెలకుంట్ల, కోడుమూరు, డోన్, కోసిగి, కౌతాళం [illegible] తర ప్రాంతాల్లో ఆదివారం విగ్రహాలను నిమజ్జనం చేశారు. పార్వతీ తనయుడు గంగమ్మ ఒడి చేరాడు.



గూడూరులో ఆకట్టుకున్న విచిత్ర వేషధారణ



కోవెలకుంట్ల కుందూనదిలో గణేశుడిని నిమజ్జనం



ఉయ్యాలవాడలో నిమజ్జనం సందర్భంగా ఆకట్టుకున్న చెక్క భజన



కర్నూలు ఎస్. నాగప్ప వీధిలో..



జూపాడుబంగ్లాలో నిమజ్జనం సందర్భంగా భక్తుల ఆనందహేల



అంకిరెడ్డిపల్లెలో నిమజ్జనానికి తరలుతున్న భారీ గణనాథుడు



కర్నూలులో వినాయక పూజలో పాల్గొన్న గౌరు దంపతులు



కర్నూలులో వినాయక నిమజ్జనానికి ఊరేగింపుగా వెళ్తున్న భక్తులు



కోవెలకుంట్లలో గణనాథుల ఊరేగింపు



కర్నూలులో బొజ్జగణపయ్యతో సెల్ఫీ





రంగులు చల్లుకుంటున్న కౌతాళం కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థినులు



పాండురంగాపురంలో లడ్డూను వేలంలో దక్కించుకున్న రైతు



ఆదోని ఎంఐజీ కాలనీలో నేషనల్ పాఠశాల వద్ద అన్నదానం



ఆత్మకూరులో విగ్రహాల ఊరేగింపు

ం.
త్తుల
పయ్యి
ాజలు,
న్నారు.
లు
ఆత్మ
తది


కోడుమూరులో శోభాయాత్ర

ఘనవేడుక




తుంగభద్ర నది ఒడ్డున వినాయకుడికి పూజలు


కర్నూలు కొత్తపేటలో భక్తుల పూజలు




తుంగభద్ర నదిలో విగ్రహాన్ని నిమజ్జనం చేస్తున్న భక్తులు


సున్నిపెంటలో 216 రకాలతో గణేశుడికి నైవేద్యం


కోసిగిలో గణనాథుడి ఊరేగింపులో కలశాలతో భక్తులు


డోన్ అబ్బిరెడ్డిపల్లె చెరువులో భారీ విగ్రహాన్ని నిమజ్జనం చేస్తున్న దృశ్యం, ఊరేగింపులో ఆకట్టుకున్న భక్తుల విచిత్ర వేషధారణ

సెల్ఫీ గణేశాకు స్పందన


చిన్నారి బి. సాయి శ్రీ నిధి, పాత బస్టాండ్, కర్నూలు


తన్వీర్ సోదరులు, అయ్యలూరు గ్రామం, నంద్యాల



ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తో తయారు చేసే వినాయక విగ్రహాలు పర్యావరణాన్ని కలుషితం చేస్తాయని హెచ్చరిస్తూ మట్టి గణపతిని ప్రతిష్టించి పూజించాలని ప్రకృతి ప్రేమికులు ఏటా పిలుపునిస్తున్నారు. అయినా భక్తుల్లో పూర్తి స్థాయిలో చైతన్యం లేక పోవడంతో స్వచ్ఛంద సంస్థలు ఉచితంగా మట్టి వినాయకులను పంపిణీ చేస్తూ ప్రోత్సహిస్తారు. ఈ క్రమంలో 'సాక్షి' కూడా ఉద్యమంలో భాగస్వామవుతూ 'సెల్ఫీ గణేశా'కు పిలుపునిచ్చింది. చాలా మంది భక్తులు మట్టి వినాయకులతో జ్ఞాపకంగా తీసుకున్న సెల్ఫీలను సాక్షికి పంపారు. వాటిలో కొన్ని ఇలా.. – కర్నూలు (రాజ్‌విహార్)


మట్టి విగ్రహంతో భారతి, తస్న్వ, బైర్మల్ వీధి, నంద్యాల


ఎన్‌డి. మహేష్ రాజ్, భువనేశ్వరి, న్యూ పోస్టల్ కాలనీ, కర్నూలు


మట్టి వినాయక విగ్రహాన్ని పూజిస్తున్న ఆర్. నేహ, కర్నూలు


కర్నూలు పెద్దాసుపత్రి వద్ద హెచ్‌ఎంసీ యూత్ ఆధ్వర్యంలో


మట్టి విగ్రహాలతో పెద్దపాడు యువత

కర్నూలు | సోమవారం | ఆగస్టు | 28 | 2017 సాక్షి

ప్రథమచికిత్సతో ప్రాణాలు పదిలం!

- సకాలంలో ప్రథమ చికిత్స చేస్తే పశువులను కాపాడుకోవచ్చు...
- పశువ్యాధి నిర్ధారణ కేంద్రం అధికారి రవిబాబు సూచనలు



పాడి-పంట

కర్నూలు (అగ్రికల్చర్):

పాడి పశువుల విలువ గణనీయంగా పెరిగింది. అలాంటి పశుసంపదను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది. పశువుల్లో ఏర్పడే వివిధ సమస్యలను పరిష్కరించుకోవడానికి రైతులకు పాల ఉత్పత్తిదారులకు ప్రథమ చికిత్సపై అవగాహన ఉండాలి. అపుడే పశుసంపదను కాపాడుకునే వీలు ఉంటుంది. వివరాలు ఆయన మాటల్లోనే.....

వ్యవసాయంలో భాగంగా మారిన పశువులను రైతులు ప్రాణంగా చూసుకుంటారు. పురాణాల నుంచి మన సాంప్రదాయంలో పశువుకు ఉన్నత స్థానమిచ్చి పూజలు చేస్తున్నాం. అయితే పశువులకు ఆపద వచ్చినప్పుడు ప్రథమ చికిత్సతో సగం వ్యాధిని, ప్రమాదాన్ని నివారించవచ్చు. దీంతో ప్రాణాన్ని కాపాడడం సులువవుతుంది. కావున ప్రథమ చికిత్సపై రైతులు అవగాహన పెంపొందించుకోవాలని వివిధ సమస్యలకు చేయాల్సిన ప్రథమ చికిత్స పద్ధతులను కర్నూలు పశువ్యాధి నిర్ధారణ కేంద్రం అసిస్టెంట్ వెటర్నరీ సర్జన్ డాక్టర్ రవిబాబు (99490 01430) సూచించారు.



డాక్టర్ రవిబాబు

జలుబు: వానలు, వాతావరణం తేమగా ఉండడం, పశువులశాలలో దుమ్ము, దూళి వల్ల జలుబు వస్తుంది. దీనివల్ల ముక్కువెంట,కళ్లవెంట నీరు కారడం, తక్కువ ఉష్ణోగ్రత లేక తీవ్ర జ్వరం, ఊపిరి తీసుకోవడంలో సమస్యలు, తుమ్ములు, దగ్గు వంటి లక్షణాలు వస్తాయి.

నివారణ: పశువును వెచ్చగా ఉంచడానికి గొనెపట్ట కప్పాలి. 200 మి.లీ ఆముదంలో 50 గ్రాముల కర్పూర తైలం కలిపి పశువు వంటికి రాసి మర్దన చేయాలి. చలి, వానాకాలాల్లో చలి గాలలు, వాన జల్లులు పశుశాలలోకి రాకుండా గోనె సంచులు కప్పాలి. ఒక రోజుకు మించి దగ్గు ఉంటే పశువైద్యుడిని సంప్రదించాలి..

అగ్నిప్రమాదం: పశుశాలల్లో అగ్ని ప్రమాదాలు జరుగుతుంటాయి. అంతేగాక వేడి నీరు, వేడి నూనె శరీరంపై పడినపుడు, యాసిడ్ వంటివి పడినపుడు గాయాలవుతాయి. దీనివల్ల కాలిన ప్రదేశం ఎర్రగా ఉండి బొబ్బకట్టి పశువును బాధపెడుతుంది.

నివారణ: కాలిన గాయాలపై వెంటనే చన్నీళ్లు చల్లాలి. నూనె, నెయ్యి వంటివి రాయకూడదు. గాయంపై వేపనూనె రాయాలి. బర్నాల్ ఆయిట్మెంటు కూడా పూయవచ్చు. శుభ్రమైన గుడ్డ కప్పాలి. గాయం తీవ్రతను బట్టి వైద్యులను సంప్రదించాలి. కలబంద ఆకుగుజ్జును కాలిన ప్రాంతంలో రాస్తే ఫలితం ఉంటుంది.

కుక్కకాటు: పశువులు తరచూ కుక్కకాటుకు గురవుతుంటాయి. దీని వల్ల రేబిస్ వ్యాధి రావచ్చు. పశువు నోటి వెంట నురగ వస్తుంది. ఏమీ మింగలేదు. కొన్ని గంటలలో పశువు చనిపోవచ్చు...

చికిత్స: కుక్క కరిచిన వెంటనే ఆ ప్రాంతాన్ని శుభ్రమైన నీరు, లైఫ్‌బాయ్ సబ్బుల సహాయంతో కడగాలి. టింక్చర్ అయోడిన్ రాయాలి. కుక్క పిచ్చిది కాకపోతే యాంటిరేబిస్ ఇంజక్షన్ కరిచిన రోజు 3,7,14,30,90వ రోజుల్లో మొత్తం ఆరు డోసులు ఇప్పించాలి. ఆయుర్వేద వైద్యం కింద రాగి రేకును కాకర ఆకు పసురుతో కలిపి కట్టు కడితే మంచిది.

కొమ్ము విరగడం: పోట్లాడు కోవడం, రోడ్డు ప్రమాదాల్లో కొమ్ములు విరుగుతుంటాయి. రక్తస్రావం, కొమ్ము తొడుగు ఊడిపోవడం, పుండ్లు ఏర్పడుతాయి. ఇవి కొన్ని సందర్భాల్లో కొమ్ము క్యాన్సర్‌గా మారుతుంది.

చికిత్స: కొమ్మును పొటాషియం పర్మాంగనేట్ ద్రావణంతో శుభ్రం చేసి తుడిచి టింక్చర్‌బెంజైన్‌తో కట్టుకట్టాలి. కొమ్ము ఎత్తుపల్లాలుగా విరిగి వేలాడితే సమానం కోసం డ్రెస్సింగ్ వేయాలి. వేలాడుతున్న కొమ్ములను కోసేయాలి. గాయం మీద కొంచెం పటికపొడి చల్లాలి. కొమ్ము తొడుగు ఊడితే తెల్లని గుడ్డ పీలికలు తడిపి కట్టుకట్టి దానిమీద పటికనీరు పోయాలి. అవసరమైతే వైద్యుడి సలహాలు తీసుకోవాలి..

సైనెడ్ ప్రభావం: పూర్తిగా ఎదగని లేత దశలోని జొన్నజాతి గడ్డిని మేపడం వల్ల పశువు సైనెడ్ విషప్రభావానికి లోనై మరణించే ప్రమాదముంది. దీనినే 'ఉంగడి' లేదా 'నాము'అని వ్యవహరిస్తారు. ఒకేసారి ఎక్కువ సంఖ్యలో పశువులు ఈ విష ప్రభావానికి గురవుతాయి. దీనివల్ల కండరాలు వణుకు, ఫిట్స్ లక్షణాలు, శ్వాస కష్టమవడం, ఒక పక్కకు తూలిపోవడం, మ్యూకస్ పొరలు తీవ్రమైన ఎరుపురంగుకు మారడం, పొట్ట ఉబ్బసం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

చికిత్స: చికిత్సకు 'హైపో' చక్కగా పనిచేస్తుంది. 30గ్రాముల హైపోను 200 ఎంఎల్ డిస్టిల్ వాటర్‌లో కలిపి పొట్టలోనికి నేరుగా ఇంజెక్షన్ చేయాలి. లేదా తాగించాలి. వ్యాధి తగ్గేవరకు గంటకు ఒకసారి హైపో నీళ్లు తాగించాలి. డెక్స్ట్రోజ్ సెలైన్, బి.కాంప్లెక్స్ తదితర మందులను డాక్టరు సలహాపై వాడాలి.

ఆయుర్వేదం: చింతపండు పులుసు అరలీటరులో 20 గ్రాముల వాము కలిపి తాపించాలి. కొమ్ములకు నూనె వత్తులు చుట్టి కాల్చి జాము వరకు ఉంచాలి. కుంకుడు కాయల రసం తాగించాలి. దోసకాయలు తినిపించాలి.

ఎదకు రాకపోవడం: పశువులు ఎదకు రాకపోవడం అనేది ముఖ్యమైన సమస్య. దీనికి లవణ మిశ్రమ లోపం, విటమిన్ లోపం, ధీర్ఘకాల వ్యాధులు, గర్భకోశం పెరగకపోవడం కారణాలు కావచ్చు.

నివారణ: లవణ మిశ్రమం ఇవ్వాలి. పచ్చిమేతతో మేపడం, సమీకృత దాణా మిశ్రమం ఇవ్వాలి. విటమిన్-ఏ, పాస్పరస్ 15సీసీ ఇవ్వాలి. మొలకెత్తిన గోధుమలు శనగలు,ఉలవలు, రోజుకు 100 గ్రాముల చొప్పున 21 రోజులు తినిపించాలి.

అవయవ లోపంతో బాలిక జననం



సగం చేతితో జన్మించిన చిన్నారి

ఎమ్మిగనూరు రూరల్: మండల పరిధిలోని దైవందిన్నె గ్రామానికి చెందిన మంజు అనే మహిళ స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో అవయలోపం ఉన్న బాలికకు శనివారం జన్మనిచ్చింది. చిన్నారికి సగం చేయి మాత్రమే ఉంది. చిన్నారి బోసి నవ్వులతో ఆకట్టుకుంటున్నా ఒక చేయి ఉండటంతో తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

29న 'సంకల్ప్‌సే సిద్ధి' ప్రారంభం

కర్నూలు(అగ్రికల్చర్): ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంకల్ప్ సే సిద్ధి కార్యక్రమాన్ని ఈ నెల 29న ఎమ్మిగనూరు మండలం బనవాసిలో ప్రారంభిస్తామని కృషి విజ్ఞానకేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ నరసింహుడు తెలిపారు. 2017 నుంచి 2022 నాటికి వ్యవసాయంలో సంపూర్ణ ప్రగతి సాధించడంతో పాటు ఉత్పాదకత పెంచి రైతులను సమగ్ర అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎనిమిది జిల్లాల్లో కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని, మన జిల్లాలో బనవాసి కేవీకే ద్వారా నిర్వహిస్తున్నా రన్నారు. కార్యక్రమానికి వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు హాజరవుతారని వివరించారు.

ప్రమాదకరంగా కేసీ గట్టు



కాలువ గట్టుపై ఏర్పడిన గుంత

పగిడ్యాల: మండల పరిధిలోని ఆంజనేయనగర్ గ్రామం వద్ద 90 స్లూయిస్ కాలువ గట్టు కుంగి ప్రమాదకరంగా మారింది. ఇటీవల స్లూయిస్‌ల మరమ్మతులు పనులు చేపట్టిన కాంట్రాక్టర్ కాలువ గట్టుపై లూజు మట్టి వేసి గుంతలు పూడ్చి చేతులు దులుపుకున్నారు. మూడు రోజులుగా మండలంలో కురుస్తున్న వర్షాలకు మట్టి కొట్టుకుపోయి గుంతలు పడి ప్రమాదకరంగా తయారైంది. కాలువకు నీటిని విడుదల చేస్తే కోతకు గురయ్యే ప్రమాదముందని రైతులు పేర్కొంటున్నారు. అధికారుల స్పందించి నీరు విడుదలయ్యేలోపు గుంతలు పూడ్చి కాలువ గట్టును పటిష్టంగా మార్చాలని వారు కోరుతున్నారు. కేసీ కాలువ గట్టుపై పడిన గుంతల విషయంపై నీటిపారుదల శాఖ మండల సెక్షన్ ఏఈ శ్రీనివాసులు నాయక్‌ను ఫోన్‌లో సంప్రదించడానికి ప్రయత్నించగా అందుబాటులో లేరు.

అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం



మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్రసమితి సభ్యుడు భీమలింగప్ప

పత్తికొండ టౌన్: అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేయలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు భీమలింగప్ప పిలుపునిచ్చారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఐక్యంగా పోరాడాలన్నారు. ఆదివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో అగ్రిగోల్డ్ బాధితుల సమావేశం జరిగింది.

భీమలింగప్ప మాట్లాడుతూ రాష్ట్రంలో 19.52లక్షల మంది అగ్రిగోల్డ్ డిపాజిట్‌దారులు ఉన్నారన్నారు. ఏజెంట్లు, వినియోగదారుల న్యాయమైన పోరాటానికి సీపీఐ అండగా ఉంటుందని హామీనిచ్చారు. బాధితుల్లో మనోధైర్యం కల్పించి, ప్రభుత్వంపై పోరాడేలా చైతన్య పరిచేందుకు రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్ర చేపట్టామన్నారు. ఈనెల 16న శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురంలో ప్రారంభమైన బస్సు యాత్ర సెప్టెంబరు 17న అనంతపురంలో ముగుస్తుందన్నారు. సెప్టెంబరు 13న పత్తికొండకు వస్తుందని పట్టణంలో నిర్వహించే సమావేశానికి రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు, అధ్యక్షుడు విశ్వనాథరెడ్డి, కార్యదర్శి తిరుమలరావు హాజరవుతారని చెప్పారు. అగ్రిగోల్డ్ బాధితులు సభకు తరలిరావాలని కోరారు. సమావేశంలో అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున, కార్యదర్శి నాగరాజు, ఉపాధ్యక్షుడు రమేష్, సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు నబిరసూల్, గురుదాసు, మండల అధ్యక్షుడు కారన్న, పట్టణ అధ్యక్షుడు సురేంద్ర, ఏఐటీయూసీ తాలుకా కార్యదర్శి సుల్తాన్ పాల్గొన్నారు.

మానసిక వికాసంతో సర్వతోముఖాభివృద్ధి

- పోస్టల్ సూపరింటెండెంట్ కేవీ.సుబ్బారావు
- ఒత్తిడి నియంత్రణపై ఉద్యోగులకు అవగాహన సదస్సు



ఉద్యోగులకు అవగాహన కల్పిస్తున్న డాంగ్‌యేప్ కిమ్

కర్నూలు (ఓల్డ్‌సిటీ): మానసిక వికాసంతో సర్వతోముఖాభివృద్ధి సాధ్యమవుతుందని పోస్టల్ సూపరింటెండెంట్ కేవీ.సుబ్బారావు తెలిపారు. ఉద్యోగులకు పనిఒత్తిడి నియంత్రణపై ఆదివారం స్థానిక రీజనల్ ట్రైనింగ్ సెంటర్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. దక్షిణ కొరియాకు చెందిన ఇంటర్నేషనల్ మైండ్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎంఈఐ) రెండు రాష్ట్రాల డైరెక్టర్ డాంగ్‌యేప్ కిమ్ మానసిక ఒత్తిడికి లోనుకాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఒత్తిళ్ల నియంత్రణ వంటి అంశాలపై ఉద్యోగులకు అవగాహన కల్పించారు. అనంతరం సుబ్బారావు డాంగ్‌యేప్ కిమ్ దంపతులను సత్కరించారు. కార్యక్రమంలో ఏఎస్పీలు నాగానాయక్, స్వాతి మధురిమ, ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌పీఎంలు, పీఏలు తదితరులు పాల్గొన్నారు.

పార్సిల్ సేవలతో ప్రయాణికులకు మరింత చేరువ

కర్నూలు (రాజ్‌విహార్): పార్సిల్ సేవలతో ప్రయాణికులకు మరింత చేరువవుతామని ఆర్టీసీ కర్నూలు రీజనల్ మేనేజరు శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం నుంచి పూర్తిస్థాయి పార్సిల్, కొరియర్ కార్గో విధానం అమల్లోకి రావడంతో స్థానిక కొత్త బస్టాండ్ నుంచి బంగారు పేట మీదుగా రాజ్‌విహార్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఏఎన్‌ఎల్‌తో ఉన్న ఒప్పందం పూర్తవడంతో పూర్తిస్థాయి సేవలు ప్రారంభించామని చెప్పారు. జిల్లాలోని ముఖ్య పట్టణాలకు 6గంటల్లో, ఇతర జిల్లాలకు 24గంటల్లో పార్సిల్, కొరియర్‌ను చేరవేస్తామన్నారు. పార్సిల్ విభాగం ఏటీఎం శ్రీనివాస్, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ప్రత్యేక అలంకరణలో ఉత్సవ మూర్తులు

అహోబిలంలో ఘనంగా స్వాతి వేడుకలు

ఆళ్లగడ్డ: ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో ఆదివారం.. స్వాతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నిత్య పూజలతో శ్రీలక్ష్మీనరసింహస్వామి, లక్ష్మీదేవి అమ్మవార్లకు అర్చన, అభిషేకాలను నిర్వహించారు. దిగువ అహోబిలంలో ఉత్సవమూర్తులైన శ్రీప్రహ్లాదవరరస్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను పట్టువస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించి కొలువుంచారు. అనంతరం వేదపండితుల వేద మంత్రోచ్చారణలతో సుదర్శన హోమం, స్వాతి హోమాలను జరిపారు. ఉభయదారులకు, భక్తులకు..ఆలయ ప్రధాన అర్చకరులు వేనుగోపాలన్ తీర్థ ప్రసాదాలు అందజేశారు.



సుదర్శన హోమం నిర్వహిస్తున్న వేదపండితులు

గణేశ్ నిమజ్జనంలో అపశ్రుతి

కుందూనీటిలో మునిగి యువకుడు మృతి



హరికృష్ణ మృతదేహం

ఓర్వకల్లు : గణనాథుడిని నిమజ్జనం చేసేందుకు వచ్చిన ఓ యువకుడు నీట మునిగి మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకోంది. వివరాల్లోకి వెళ్లితే.. బేతంచెర్ల మండలం సీతారామాపురంలో కొలువుంచిన గణేశ్ విగ్రహానికి నిమజ్జనం చేసేందుకు సమీపంలోని వాగులు, కుంటల్లో నీరు లేక పోవడంతో ఆదివారం ఓర్వకల్లు కుందూవాగు వద్దకు రెండు ట్రాక్టర్లపై గ్రామస్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా అదే గ్రామానికి చెందిన తెలుగు వెంకటేశ్వర్లు కుమారుడు హరికృష్ణ(24) వాగులో ఈత కొట్టేందుకు దిగాడు. నీరు ఉధృతంగా ప్రవహించడంతో ప్రమాదవశాత్తు నీట మునిగి మృత్యువాత పడ్డాడు. పరిస్థితి గమనించిన తోటి యువకులు కాపాడేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. మృతుడి సోదరుడు శివకృష్ణ విలపించిన తీరు చూపరులను కంటతడి పెట్టించింది. హరికృష్ణకు వెల్దుర్తి మండలం గోవర్ధనగిరికి చెందిన నాగలక్ష్మితో ఆరు నెలల క్రితం వివాహం జరిగింది. ప్రస్తుతం ఆమె గర్భిణి కావడంతో కాన్పు కోసం పుట్టింటికెళ్లినట్లు సమాచారం. మృతుడి సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చంద్రబాబునాయుడు తెలిపారు.

టీబీ డ్యాంకు తగ్గిన ఇన్‌ఫ్లో

హొళగుంద: ఎగువ ప్రాంతాల్లో వర్షాలు తగ్గిపోవడంతో తుంగభద్ర డ్యాంకు నీటి చేరిక తగ్గుముఖం పట్టింది. ఈ నెల 24వతేదీన 23,675 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా ఆదివారం నాటికి 10,795 క్యూసెక్కులకు తగ్గింది. ఆదివారం సాయంత్రం నాటికి డ్యాంలో 1620.58 అడుగుల వద్ద 59.81 టీఎంసీల నీరు నిల్వ ఉంది. 10,795 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతుండగా 850 క్యూసెక్కుల నీటిని బయటకు విడుదల చేస్తున్నారు.

ఫ్యామిలీ కౌన్సెలింగ్‌లో 16 జంటలు రాజీ

కర్నూలు : కుటుంబ కలహాలతో పోలీసులను ఆశ్రయించిన భార్యాభర్తలకు మహిళా పోలీస్ స్టేషన్‌లో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఎస్ఐ చంద్ర, కౌన్సెలింగ్ సభ్యులు పాపాయ్య గుప్త, లెనిన్‌బాబు, నాగశేషయ్య, ఇందుమతి, రాజేశ్వరి హాజరయ్యారు. ఈ నెల 20 నుంచి ఆదివారం వరకు మొత్తం 29 ఫిర్యాదులు రాగా కౌన్సెలింగ్ అనంతరం 16 జంటలు కలిసి కాపురం చేసేందుకు అంగీకరించాయి. మూడు జంటలు కోర్టులో సమస్యను పరిష్కరించుకుంటామని పేర్కొన్నాయి. మిగిలిన పది జంటలను వచ్చే కౌన్సెలింగ్‌కు హాజరు కావాల్సిందిగా సూచించారు.

వినాయకుడి భక్తులపై పోలీసుల జులుం

- కాళ్లు, చేతులు విరిగేలా కొట్టిన కోడుమూరు ఎస్ఐ
- విగ్రహంతో పోలీస్‌స్టేషన్ వద్ద భక్తుల బైఠాయింపు



ఎస్ఐతో వాగ్వాదానికి దిగిన భక్తులు

కోడుమూరు : ఎస్ఐ మహేష్‌కుమార్ వినాయకుడి భక్తులపై జులుం ప్రదర్శించారు. అకారణంగా అడ్డొచ్చిన వారిని లాఠీతో చితకబాదాడు. దీంతో ఆగ్రహించిన భక్తులు విగ్రహంతో సహా స్టేషన్ ఎదుట బైఠాయించారు. పట్టణంలో ఆదివారం వినాయక నిమజ్జనోత్సవం నిర్వహించారు. విగ్రహాల ఊరేగింపులో దాదాపు ప్రతి ఒక్కరూ లౌడ్ స్పీకర్లతో ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా పెద్దబోయగేరికి చెందిన భక్త బృందం సౌండ్ అధికంగా పెట్టి ఇతరులకు ఇబ్బంది కలిగేలా ప్రవర్తించారు. సున్నితంగా పరిష్కరించాల్సిన పోలీసులు దుడుకుగా ప్రవర్తించారు. ఎస్ఐ మహేష్‌కుమార్ అమాంతం దాడి చేసి దొరికిన వారిని దొరికినట్లుగా చితకబాదారు. దీంతో గోపాల్ అనే విద్యార్థికి చేతివేళ్లు విరిగిపోగా, మల్లికార్జున, వెంకటప్ప, మద్దిలేటి తీవ్రంగా గాయపడ్డారు. వారంతా కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయంపై ఆగ్రహించిన భక్తులు స్టేషన్‌పై దాడికి దిగారు. ఎస్ఐకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ స్టేషన్‌లోకి చొచ్చుకెళ్లే ప్రయత్నం చేయగా పోలీసులు గేటుకు తాళం వేసి అడ్డుకున్నారు. అక్కడే ఉన్న ఎస్ఐపై బాహాబాహీకి దిగే ప్రయత్నం చేయగా సీఐ శ్రీనివాసులు అక్కడకు చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. గొడవలకు దిగడం సరికాదంటూ సీఐ సర్దిచెప్పడంతో ఆందోళనకారులు శాంతించారు.

జయములివ్వు గణేశా..



వినాయక ఉత్సవ కార్యక్రమానికి హాజరైన భక్తులు, స్థానికులు



నృత్యం చేస్తున్న యువత

మాధవనగర్ (కర్నూలు, ఓల్డ్‌సిటీ): స్థానిక శివ రామాలయం పార్కులో పాణ్యం శాసన సభ్యురాలు గౌరు చరితారెడ్డి ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. మూడో రోజు ఆదివారం గణపతి పూజ, బిల్వ సహస్ర నామావళి, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మహిళా భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని వినాయకుడికి హారతులు పట్టారు. మంటపంలో భారీ సెట్టింగులతో ఏర్పాటు చేసిన వేదికపై రాత్రి పశ్చిమ గోదావరి డాన్స్ ట్రూప్ వారు ఆటపాటలతో అలరించారు. ఓ దివ్యాంగుడు ఒంటికాలితో చేసిన నృత్యం అందరిని ఆకట్టుకుంది. ఈ సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించేందుకు భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.



గణపతికి హారతి పడుతున్న ఎమ్మెల్యే గౌరుచరిత, స్థానిక మహిళలు

ఇదేనా స్మార్ట్‌సిటీ!


- జొహరాపురంలో రోడ్డుపైనే చెత్తాచెదారం
- చెత్తకుండీలు ఏర్పాటు చేయని నగరపాలకసంస్థ



కర్నూలు నగరాన్ని స్మార్ట్ సిటీగా ప్రకటించారు. అయితే, నగరంలో ఏ ఒక్క వార్డు కూడా ఆ విధంగా లేదు. ఎక్కడ చూసినా అస్తవ్యస్త డ్రెయినేజి, పందుల స్వైరవిహారం, లోపించిన పారిశుద్ధ్యం కనిపిస్తోంది. జొహరాపురంలో కనీసం చెత్తకుండీలు కూడా లేవు. ఇంటిలోని చెత్తను ఎక్కడ వేయాలో తెలియని పరిస్థితి. రోజుల తరబడి ఇంట్లో పెట్టుకోలేక రోడ్ల మీదే పడేస్తున్నారు. పారిశుధ్య సిబ్బంది ఆ చెత్తాచెదారాన్ని రోజు మరిచి రోజు కూడా తీసుకెళ్లడం లేదు. దీంతో అక్కడ పశువులు, పందులు, కుక్కలు చేరి పరిసరాలను మరింత అపరిశుభ్రం చేస్తున్నాయి. ఆటోస్టాండ్ సమీపంలో హుస్సేని మసీదు ఎదురుగా రహదారిపై పారవేసిన చెత్తను తొలగించకపోవడంతో స్థానికులు, నమాజ్‌కు వెళ్లేవారు చాలా ఇబ్బంది పడుతున్నారు. వారికి రాకపోకలకు కూడా సమస్యగా మారింది. మునిసిపల్ అధికారులు స్పందించి కనీసం చెత్తకుండీ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

– జొహరాపురం (కర్నూలు, టౌన్)

ఎంత నిర్లక్ష్యం



ఖడక్‌పురా వీధిలో తాగునీరు కలుషితమవుతోంది. నీటి సరఫరాకు సంబంధించిన పైపులైన్ వాల్వ్ వద్ద గుంతలో మురుగు నీరు, చెత్తాచెదారం చేరింది. ఈ వాల్వ్ గుండా వెళ్లే మంచినీటి పైపులో ఆ మురుగు కలుస్తుండటంతో రోగాలు వచ్చే అవకాశం ఉంది. – ఖడక్‌పురా(కర్నూలు,ఓల్డ్‌సిటీ)

మట్టి వినాయకులనే పూజిద్దాం

- కేంద్ర మాజీ మంత్రి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి



వినాయకుడిని దర్శించుకుంటున్న కోట్ల సూర్య

బాలాజీ నగర్ (కర్నూలు,అర్బన్): పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలే మేలని, వాటిన పూజిద్దామని మాజీ కేంద్ర మంత్రి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక బాలాజీనగర్‌లో శ్రీ సాయి వినాయక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా మట్టి వినాయక నిమజ్జన మహోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన కోట్ల సూర్య గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూడు రోజుల పాటు ఇక్కడ నిర్వహించిన హోమాలు, భజనలు, అన్నదాన కార్యక్రమాల్లో వేల సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉత్సవ సమితి అధ్యక్షుడు బిధ్రు ప్రతాపరెడ్డి, విశ్వ హిందు పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు నందిరెడ్డి సాయిరెడ్డి, నగర అధ్యక్షుడు డాక్టర్ అమర సింహారెడ్డి, బజరంగదళ్ రాష్ట్ర కో కన్వీనర్ టి. ప్రతాపరెడ్డి, షిర్డీ సాయి సేవా సమితి అధ్యక్షుడు కేవీ రాఘవరెడ్డి పాల్గొన్నారు.

కర్నూలు జిల్లా కళలకు కాణాచి

కర్నూలు (కల్చరల్): కర్నూలు జిల్లా కళలకు కాణాచిగా నిలిచిందని, జిల్లాలోని ప్రతిభావంతులైన కళాకారులను ఎస్వీ ఫౌండేషన్ ప్రోత్సహిస్తుందని ఏపీ ఎస్ఐడీసీ చైర్మన్ కె.ఇ.ప్రభాకర్ అన్నారు. స్థానిక శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ఎస్వీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన సాంస్కృతిక సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎస్వీ ఫౌండేషన్ సంగీత, సాహిత్య, నృత్య విభాగాల్లో పోటీలు నిర్వహిస్తూ చిన్నారులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. సభలో పాల్గొన్న కర్నూలు ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఎస్వీ ఫౌండేషన్ కళాకారులను ప్రోత్సహిస్తుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ బాలమద్దయ్య, డాక్టర్ శంకర్‌శర్మ, డాక్టర్ జయారెడ్డి, తెలుగుభాషా వికాస ఉద్యమ కార్యదర్శి జె.ఎస్.ఆర్.కె.శర్మ, గాయకులు మహ్మద్ మియ్య, రచయిత విజయకుమార్, హనుమంత రాయచౌదరి, ఎస్వీ ఫౌండేషన్ అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

జైనుల సంబరం



నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న జైనులు

కర్నూలు(న్యూసిటీ): పరుష్యన్ పర్వదినాన్ని జైనులు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా పాతనగరంలోని జైన్ శ్వేతాంబర్ మందిరంలోని భగవాన్ వర్ధమాన్ మహావీర్ స్వామికి అభిషేకం చేసి పట్టువస్త్రాలు వివిధ రకాల పుష్పాలతో అలంకరణ చేశారు. అక్కడి నుంచి పాతబస్టాండ్ మీదుగా చిన్నపార్కు దగ్గర ఉన్న మహావీర్ చౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు భక్తి గీతాలు పాడుతూ నృత్యం చేశారు. కార్యక్రమంలో జైనుల సంఘం నాయకులు దిలీప్ ఫ్యాబ్రిక్ సంస్థ అధినేత దిలీప్ కుమార్, నవీన్, అంబాలాల్, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



నృత్యం చేస్తున్న మహిళలు

సంక్షిప్తం

మతసామరస్య ప్రచారానికే సత్సంగం

కర్నూలు (కల్చరల్): ప్రస్తుత పరిస్థితుల్లో సర్వమత సామరస్యం అత్యవసరమని శ్రీపాద వల్లభ సత్సంగ్ వ్యవస్థాపకుడు ఈమని రామకృష్ణ ప్రసాద్ తెలిపారు. స్థానిక మద్దూర్‌నగర్‌లోని విజేత అకాడమీలో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన సత్సంగ్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రముఖ రచయిత, వ్యాఖ్యాత ఇనాయతుల్లా, ప్రముఖ గాయకుడు మహమ్మద్‌మియ్యాలను సత్సంగం సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో శ్రీపాద వల్లభ సత్సంగం సభ్యులు హరిశ్చంద్రారెడ్డి, అనిల్‌కుమార్, రాఘవేంద్ర రావు, ఆనంద వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

దంత పరిరక్షణతోనే ఆరోగ్యం

దిన్నెదేవరపాడు (కర్నూలు,హాస్పిటల్): దంత పరిరక్షణతోనే ఆరోగ్యం సిద్ధిస్తుందని ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ రాయపు రామచంద్రారెడ్డి చెప్పారు. వెంకటసాయి దంత వైద్యశాల ఆధ్వర్యంలో దిన్నెదేవరపాడు గ్రామంలో ఆదివారం ఉచిత దంత వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరానికి వచ్చిన వారికి డాక్టర్ రాయపు రామచంద్రారెడ్డితో పాటు దంత వైద్యులు సుగుణ, ఉష చికిత్స అందించారు.

నరసింహస్వామికి స్వాతి నక్షత్ర పూజలు

బాలజీ నగర్ (కర్నూలు, న్యూసిటీ): బాలాజీ నగర్‌లోని అహోబిలం మఠం లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో స్వాతి నక్షత్రం పూజలు ఘనంగా నిర్వహించారు. ముందుగా లక్ష్మీ నరసింహస్వామికి అభిషేకంచేసి పట్టువస్త్రాలు వివిధ రకాల పుష్పాలతో అలంకరణ చేశారు. స్వాతి నక్షత్రం స్వామివారి జన్మదిన నక్షత్రం కావాటంతో అష్టోత్తర శతనామావళి మంత్రాలను పఠించారు. పలువురు భక్తులు నరసింహస్వామిని దర్శించుకున్నారు.

సెప్టెంబర్1న మిలీనియం మార్చ్

కర్నూలు(కొండారెడ్డిఫోర్టు) : కాంట్రిబ్యూటరీ పెన్షన్ రద్దు కోసం ఏపీసీపీఎస్ఈఏ ఆధ్వర్యంలో సెప్టెంబర్1న విజయవాడలో నిర్వహించే మిలీనియం మార్చ్‌కు అధిక సంఖ్యలో ఉద్యోగులు తరలిరావాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామ నరసింహ కోరారు. ఆదివారం నవ్యాంధ్ర స్టడీ సర్కిల్‌లో ఏపీసీపీఎస్ఈఏ జిల్లా స్థాయి సమావేశం జరిగింది. జిల్లా అధ్యక్షుడు ఎస్.శ్రీనివాసరెడ్డి, నాయకులు రాంభూపాల్, జహీర్, మద్దయ్య, ప్రభాకర్, రామనాయుడు పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలు కండి

కర్నూలు సీక్యాంప్ : అత్యవసర సమయాల్లో పేద ప్రజలకు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఎస్సీ,ఎస్టీ కులాల పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు తిరుపాలు యువతకు పిలుపునిచ్చారు. ఆదివారం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత రక్త దాన శిబిరం నిర్వహించారు. దాదాపుగా 150మంది ఎస్సీ,ఎస్టీ విద్యార్థులు ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తం ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ కులాల పరిరక్షణ కమిటీ సభ్యులు రమణ, మస్తాన్, మోహన్, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

మాస్టర్‌మైండ్ విద్యార్థుల ప్రతిభ

కర్నూలు(కొండారెడ్డి ఫోర్టు) : ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా బుధవారం విడుదల చేసిన సీఎంఆర్ ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన మాస్టర్ మైండ్ విద్యార్థులను ఆదివారం ఆ కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. ఆల్ ఇండియా స్థాయిలో 18వ ర్యాంకు సాధించిన పి.రోహిత్, 20వ ర్యాంకర్ ఎన్.హరిహరంత్, 49వ ర్యాంకర్ పి.హరిసాయి కృష్ణాలను బ్రాంచ్ అడ్మిన్ ప్రిన్సిపాల్ శివనాగేశ్వరరావు, అకాడమిక్ ప్రిన్సిపాల్ షేక్ రియాజ్ బాషా సన్మానించి అభినందనలు తెలిపారు.

సందీప్‌క టీజీ భరత్ అభినందన

కర్నూలు (టౌన్): గిన్నిస్‌బుక్ ఆఫ్ రికార్డులో తన పేరు నమోదు చేసుకున్న హైదరాబాదు వాసి సందీప్‌ను టీజీబీ యూత్ అధ్యక్షుడు టీజీ భరత్ అభినందించారు. దేశవ్యాప్తంగా 15 వేల కిలో మీటర్లకు పైగా సైకిల్ యాత్ర చేస్తూ సందీప్ ఆదివారం కర్నూలు నగరానికి చేరుకున్నారు. పర్యావర ణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు సందీప్ ఈ సందర్భంగా వెల్లడించారు.

భూమధ్యరేఖకు దగ్గరగా ఉన్న భారతదేశ దీవి?



ముల్కల రమేష్
సబ్జెక్టు నిపుణులు





మాదిరి ప్రశ్నలు

1. న్యూమూర్ దీవులు ఏ ప్రాంతంలో ఉన్నాయి?
   1) మన్నార్ సింధుశాఖ
   2) చిలకా సరస్సు
   3) గంగా-బ్రహ్మపుత్ర డెల్టా
   4) గోదావరి డెల్టా
2. దీవులు, అవి ఉన్న ప్రాంతాలకు సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
   1) ఫిరం దీవులు – కథియవార్ తీరం
   2) నౌరా దీవులు – కచ్ తీరం
   3) ఆలియా బెట్ దీవులు – నర్మద, తపతి ముఖద్వారం
   4) ఎలిఫెంటా – కొచ్చిన్ తీరం
3. 'బాలాసోర్' దీవి ఏ ప్రాంతంలో ఉంది?
   1) చిలక సరస్సు 2) కొల్లేరు సరస్సు
   3) పులికాట్ సరస్సు
   4) మన్నార్ సింధుశాఖ
4. దీవులు, అవి ఉన్న ప్రాంతాలకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
   i) వైఫిన్ a) మన్నార్ సింధుశాఖ
   ii) సాగర్ b) కథియవార్ తీరం
   iii) పాంబన్ c) కొచ్చిన్ తీరం
   iv) బైసాలా d) గంగాడెల్టా
   1) i-b, ii-c, iii-d, iv-a
   2) i-c, ii-d, iii-a, iv-b
   3) i-b, ii-d, iii-a, iv-c
   4) i-c, ii-a, iii-d, iv-b
5. 'అబ్దుల్ కలాం దీవి' ఏ రాష్ట్రంలో ఉంది?
   1) తమిళనాడు 2) కేరళ
   3) గుజరాత్ 4) ఒడిశా
6. 'కరంజ' దీవి ఏ రాష్ట్రంలో ఉంది?
   1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
   3) మహారాష్ట్ర 4) కర్ణాటక
7. కింది వాటిలో సరికానిది ఏది?
   1) వైడా, డయ్యు దీవులు కచ్ తీరంలో ఉన్నాయి
   2) సాల్‌సెట్టి దీవులు కథియవార్ తీరంలో ఉన్నాయి
   3) సాగర్ దీవులు పశ్చిమ బెంగాల్‌లో ఉన్నాయి
   4) క్రొకడైల్ దీవులు మన్నార్ సింధు శాఖలో ఉన్నాయి
8. 8° చానల్ ఏ దీవి ద్వారా వెళుతోంది?
   1) మినికాయ్ దీవి 2) సుహేలి దీవి
   3) న్యూమూర్ దీవి 4) పాంబన్ దీవి
9. కింది వాటిలో సరికానిది ఏది?
   1) 'డంకన్ పాసేజ్' అనేది దక్షిణ అండమాన్, లిటిల్ అండమాన్ దీవుల మధ్య ఉంది
   2) సుహేలి దీవికి, మినికాయ్ దీవులకు మధ్య 9° చానల్ ఉంది
   3) కోకో దీవికి, అండమాన్ దీవులకు మధ్య 'కోకో చానల్' ఉంది
   4) అమీన్ దీవులు గుజరాత్ రాష్ట్రంలో ఉన్నాయి
10. 'మాజులీ' దీవి ఏ నది మూలంగా ఏర్పడింది?
   1) గంగా 2) కృష్ణా
   3) సింధూ 4) బ్రహ్మపుత్ర
11. 'గల్ఫ్ ఆఫ్ మన్నార్' ఎక్కడ ఉంది?
   1) గుజరాత్‌కు పశ్చిమం వైపు
   2) తమిళనాడుకు తూర్పు వైపు
   3) పశ్చిమబెంగాల్‌కు ఉత్తరం వైపు
   4) ముంబైకి దక్షిణం వైపు
12. మినికాయ్, మాల్దీవులను వేరు చేసే జల మార్గం ఏది?
   1) 9° జలమార్గం 2) 8° జలమార్గం
   3) కోకస్ జలమార్గం
   4) సెయింట్ జార్జెస్ జలమార్గం
13. మినికాయ్ దీవి ఏ ప్రాంతంలో ఉంది?
   1) అండమాన్ 2) నికోబార్
   3) లక్షదీవులు 4) మన్నార్ సింధుశాఖ
14. కింది వాటిలో భారత్, శ్రీలంక మధ్య ఉన్న ద్వీపాలు ఏవి?
   1) ఎలిఫెంటా 2) నికోబార్
   3) రామేశ్వరం 4) సాల్సెట్టి
15. కింది వాటిలో సరైంది ఏది?
   1) లక్షదీవులు 'ప్రవాళ భిత్తిక'లతో ఏర్పడ్డాయి
   2) లక్షదీవుల మొత్తం విస్తీర్ణం 32 చ.కి.మీ.
   3) లక్షదీవుల్లో అతి పెద్ద దీవి 'కచ్చల్' దీవి
   4) లక్షదీవుల్లో జనాభా లేని దీవి – పిట్లీ
16. పాంబన్ దీవి ఏ రెండు దేశాల మధ్య ఉంది?
   1) భారత్, పాకిస్తాన్
   2) భారత్, శ్రీలంక 3) భారత్, బంగ్లాదేశ్
   4) భారత్, మయన్మార్
17. 'కపిలధార' జలపాతం ఏ నదిపై ఉంది?
   1) నర్మద 2) తపతి
   3) కృష్ణా 4) ఇంద్రావతి
18. దేశంలోని జలపాతాలు, అవి ఉన్న నదులకు సంబంధించి కింది వాటిలో సరికానిది?
   1) పైకారా జలపాతం – కావేరి నది
   2) కుంతాల జలపాతం – కడెం నది
   3) డుడుమా జలపాతం – వంశధార నది
   4) చిత్రకూట్ జలపాతం – ఇంద్రావతి నది
19. ధువన్‌ధార జలపాతం ఏ నదిపై ఉంది?
   1) మహానది 2) కావేరి
   3) కృష్ణా 4) నర్మద
20. జలపాతాలు, అవి ఉన్న నదులకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
   జలపాతం నదులు
   i) జోగ్ a) సువర్ణరేఖ
   ii) యెన్నా b) కావేరి
   iii) శివసముద్రం c) కృష్ణా
   iv) హుండ్రు d) శరావతి
   1) i-d, ii-a, iii-b, iv-c
   2) i-d, ii-c, iii-b, iv-a
   3) i-d, ii-b, iii-a, iv-c
   4) i-b, ii-a, iii-d, iv-c
21. హుండ్రు జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
   1) మధ్యప్రదేశ్ 2) బిహార్
   3) జార్ఖండ్ 4) కర్ణాటక
22. జలపాతాలు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి సరికానిది ఏది?
   1) ధువన్‌ధార – మధ్యప్రదేశ్
   2) శివసముద్రం – పశ్చిమ బెంగాల్
   3) జొరసొప్పా – కర్ణాటక
   4) చిత్రకూట్ – చత్తీస్‌గఢ్
23. 'తలకోన' జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
   1) తెలంగాణ 2) ఆంధ్రప్రదేశ్
   3) కర్ణాటక 4) మహారాష్ట్ర
24. కపిలధార జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
   1) పశ్చిమ బెంగాల్
   2) హిమాచల్‌ప్రదేశ్ 3) మధ్యప్రదేశ్
   4) కర్ణాటక
25. 'గహిర్మాత' బీచ్ ఏ రాష్ట్రంలో ఉంది?
   1) పశ్చిమ బెంగాల్ 2) ఒడిశా
   3) మహారాష్ట్ర 4) కేరళ
26. కింది వాటిలో సరికానిది ఏది?
   1) మెరీనా బీచ్ – తమిళనాడు
   2) మైపాడు బీచ్ – ఆంధ్రప్రదేశ్
   3) కోవలం బీచ్ – మహారాష్ట్ర
   4) గంగాసాగర్ బీచ్ – పశ్చిమ బెంగాల్
27. దేశంలోని బీచ్‌లు, అవి ఉన్న రాష్ట్రాలను జతపరచండి.
   i) అర్జున a) కేరళ
   ii) చెరాయ్ b) గోవా
   iii) శంకరపూర్ c) గుజరాత్
   iv) గోపినాథ్ d) పశ్చిమ బెంగాల్
   1) i-c, ii-d, iii-b, iv-a
   2) i-d, ii-a, iii-b, iv-c
   3) i-c, ii-a, iii-d, iv-b
   4) i-b, ii-a, iii-d, iv-c
28. దిగా బీచ్ ఏ రాష్ట్రంలో ఉంది?
   1) తమిళనాడు 2) గోవా
   3) పశ్చిమ బెంగాల్ 4) కర్ణాటక
29. 'జహు' బీచ్ ఏ రాష్ట్రానికి చెందింది?
   1) మహారాష్ట్ర 2) గుజరాత్
   3) ఒడిశా 4) పశ్చిమ బెంగాల్
30. 'బారెన్' అగ్ని పర్వతం ఎక్కడ ఉంది?
   1) అండమాన్ దీవులు
   2) నికోబార్ దీవులు
   3) లక్షదీవులు 4) మాల్దీవులు
31. 'రాస్' దీవి ఎక్కడ ఉంది?
   1) గంగా డెల్టా 2) లక్షదీవులు
   3) అండమాన్ దీవులు
   4) ముంబైకి దక్షిణంగా
32. 'వీలర్ ఐలాండ్' ఏ రాష్ట్రానికి చెందింది?
   1) తమిళనాడు 2) కేరళ
   3) ఒడిశా 4) పశ్చిమ బెంగాల్
33. కింది వాటిలో ఏ దీవులను మొదటిసారిగా సూర్యకిరణాలు తాకుతాయి?
   1) సుహేళి దీవులు 2) మినికాయ్ దీవి
   3) కమోటా దీవి 4) కచ్చల్ దీవులు
34. మహారాష్ట్రలోని తీర ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు?
   1) కొంకణ్‌తీరం 2) కెనరాతీరం
   3) మలబార్ తీరం
   4) కోరమాండల్ తీరం
35. కింది వాటిలో సరికాని జత ఏది?
   1) కెనరాతీరం – కర్ణాటక
   2) మలబార్ తీరం – కేరళ
   3) ఉత్కల్‌తీరం – పశ్చిమ బెంగాల్
   4) సర్కార్‌తీరం – ఆంధ్రప్రదేశ్
36. 'వంగ తీరం' అని ఏ రాష్ట్ర తీర ప్రాంతాన్ని పిలుస్తారు?
   1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
   3) గోవా 4) తమిళనాడు
37. తూర్పు తీరంలో ఆంధ్రప్రదేశ్ తర్వాత అత్యధిక తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
   1) పశ్చిమ బెంగాల్ 2) ఒడిశా
   3) తమిళనాడు 4) పుదుచ్చేరి
38. కింది వాటిలో సరైన జత ఏది?
   1) కళింగ తీరం – ఒడిశా
   2) కోరమాండల్ తీరం – తమిళనాడు
   3) రాణా ఆఫ్ కచ్ తీరం – గుజరాత్
   4) పైవన్నీ సరైనవే
39. 'ఉత్కళ్' తీర మైదానం అని ఏ రాష్ట్ర తీరాన్ని పిలుస్తారు?
   1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
   3) ఆంధ్రప్రదేశ్ 4) తమిళనాడు
40. దేశంలో ఎన్ని రాష్ట్రాలు తీర ప్రాంతాన్ని కలిగి ఉన్నాయి?
   1) 8 2) 9 3) 10 4) 11
41. దేశంలో అత్యధిక తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
   1) ఆంధ్రప్రదేశ్ 2) తమిళనాడు
   3) మహారాష్ట్ర 4) గుజరాత్
42. దేశంలో అతి తక్కువ తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
   1) కర్ణాటక 2) కేరళ
   3) గోవా 4) పశ్చిమ బెంగాల్
43. మనదేశంలో 'లాగూన్'లు అత్యధికంగా ఉన్న రాష్ట్రం ఏది?
   1) గుజరాత్ 2) మహారాష్ట్ర
   3) పశ్చిమ బెంగాల్ 4) కేరళ
44. 'ఆలివ్ రిడ్లే' తాబేళ్లకు ప్రసిద్ధి చెందిన చిలక సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది?
   1) ఒడిశా 2) తమిళనాడు
   3) కేరళ 4) గోవా
45. 'సరస్సుల నగరం' అని దేన్ని పిలుస్తారు?
   1) శ్రీనగర్ 2) ఉదయ్‌పూర్
   3) జైపూర్ 4) అజ్మీర్
46. భారతదేశంలో అతిపెద్ద మంచినీటి సరస్సు ఏది?
   1) సాంబర్ 2) దాల్
   3) లూనార్ 4) ఊలార్
47. భారత్‌లో అతి పొడవైన ఉప్పునీటి సరస్సు ఏది?
   1) సాంబార్ 2) చిలకా
   3) పులికాట్ 4) పుష్కర్
48. లక్షదీవుల్లో దక్షిణంగా ఉన్న దీవి?
   1) రాస్ 2) సుహేళి
   3) పిట్లీ 4) మినికాయ్
49. న్యూమూర్ దీవులు ఏ రెండు దేశాల మధ్య వివాదస్పదమైనవి?
   1) భారత్, మయన్మార్
   2) భారత్, మాల్దీవులు
   3) భారత్, బంగ్లాదేశ్
   4) భారత్, శ్రీలంక
50. భారతదేశ ప్రాదేశిక జలాల పరిధి ఎంత?
   1) 12 నాటికల్ మైళ్లు
   2) 120 నాటికల్ మైళ్లు
   3) 200 నాటికల్ మైళ్లు 4) 12 కి.మీ.
51. భారతదేశ దక్షిణాగ్ర ప్రాంతమైన 'పిగ్మోలియన్ పాయింట్' లేదా 'ఇందిరా పాయింట్' ఎక్కడ ఉంది?
   1) ఉత్తర అండమాన్ దీవులు
   2) లిటిల్ అండమాన్ దీవులు
   3) గ్రేట్ నికోబార్ దీవులు
   4) లక్షదీవులు
52. అండమాన్ నికోబార్ దీవుల రాజధాని 'పోర్టు బ్లెయిర్' ఏ ప్రాంతంలో ఉంది?
   1) ఉత్తర అండమాన్
   2) మధ్య అండమాన్
   3) దక్షిణ అండమాన్
   4) కార్ నికోబార్
53. భూమధ్య రేఖకు దగ్గరగా ఉన్న భారతదేశ దీవి ఏది?
   1) గ్రేట్ నికోబార్ 2) కార్ నికోబార్
   3) దక్షిణ అండమాన్
   4) మధ్య అండమాన్
54. 'నార్కొండం' అగ్ని పర్వతం ఎక్కడ ఉంది?
   1) మినికాయ్ దీవులు 2) లక్షదీవులు
   3) ఉత్తర అండమాన్ 4) గ్రేట్ నికోబార్

సమాధానాలు

1) 3	2) 4	3) 1	4) 2	5) 4
6) 3	7) 2	8) 1	9) 4	10) 4
11) 2	12) 2	13) 3	14) 3	15) 3
16) 2	17) 1	18) 3	19) 4	20) 2
21) 3	22) 2	23) 2	24) 3	25) 2
26) 3	27) 4	28) 3	29) 1	30) 1
31) 3	32) 3	33) 4	34) 1	35) 3
36) 2	37) 3	38) 4	39) 1	40) 2
41) 4	42) 3	43) 4	44) 1	45) 2
46) 4	47) 2	48) 4	49) 3	50) 1
51) 3	52) 3	53) 1	54) 3	

What price should the dealer..



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.

Model Questions

Directions (Q.No.1-5): Data related to the number of visitors in two museums (A&B) during 4 day's.

Days	Museum A		Museum B	
	Number of visitors (male+female)	% of male visitors out of the number of visitors	Number of visitors (male+ female)	% of male visitors out of the number of visitors
Monday	190	30%	480	40%
Tuesday	280	40%	188	50%
Wednesday	350	60%	200	60%
Thursday	400	35%	120	75%

1. In Museum A, on Wednesday 30% of male visitors and 70% of female visitors were from school X. What was the number of visitors (male + female) in Museum A from school X on Wednesday?
a) 161 b) 183 c) 181
d) 153 e) 157

2. The number of visitors (male + female) in Museum A and B increased by 50% and 15% respectively from Thursday to Saturday. If the total number of female visitors in Museum A and B together was equal on Thursday and Saturday, what was the total number of male visitors in Museum A and B together on Saturday?
a) 458 b) 438 c) 442
d) 448 e) 452

3. In Museum B, the ratio of female visitors on Tuesday to Friday was 2:3. If female visitors constituted 50% of the number of visitors (male+female) on Friday, what was the number of visitors (male + female) to Museum B on Friday?
a) 288 b) 296 c) 294
d) 282 e) 276

4. In Museum A, what is the difference between the total number of male visitors on Monday and Tuesday together and that on Wednesday and Thursday together?
a) 183
b) 177
c) 185
d) 187
e) 181

5. What is the average number of male visitors in Museum B on Monday, Wednesday and Thursday?
a) 134 b) 188 c) 185
d) 175 e) 184

Directions (Q.No. 6-10): In each of the following questions two equations I and II are given. You have to solve both the equations and Give answer.

a) If $x > y$ b) If $x \leq y$
c) If $x < y$ d) If $x \geq y$
e) $x = y$ or relationship between x and y cannot be established

6. I. $14x^2 + 29x - 18 = 0$
II. $8y^2 - 25y - 28 = 0$

7. I. $6x^2 + 23x - 35 = 0$
II. $7y^2 - 9y - 46 = 0$

8. I. $x^2 = 6889$
$y = \sqrt{7142 - 253}$


IBPS RRB Special
Quantitative Aptitude

9. I. $6x - 11y = 132$
II. $8x + 9y = 34$


10. I. $6x^2 - 21x + 18 = 0$
II. $7y^2 - 46y - 21 = 0$

Directions (Q.No. 11 - 15): Study the following pie-charts carefully to answer the questions.

The following pie-charts show the regional distribution of aid from DAC member.



Year 2011



Year 2016

11. If the total aid received by all the countries in 2011 and 2016 was Rs. 740 billion and Rs. 1150 billion respectively, then which group of region show the maximum difference between 2016 and 2011?
a) South and Central Asia
b) Unspecified c) Europe
d) South of Sahara
e) Latin America and Caribbean

12. The aids received by South and Central Asia in 2011 and by South of Sahara in 2016 are Rs. 192.4 billion and Rs. 552 billion respectively. What is the difference between the total aid received by them in 2016 and that in 2011? (in Rs. billion)
a) 780 b) 820
c) 815 d) 860
e) 845

13. If Europe gets Rs. 74 billion aid in 2011, then the amount of aid received by South and Central Asia and East Asia and Pacific together is how much percentage less than that by South of Sahara and Middle East and North Africa together in the same year?
a) 31.12% b) 39.82%
c) 24.28% d) 34.28%
e) 36.78%

14. If the ratio of aids received by Unspecified region in 2011 to that in 2016 is 22 : 23 and the Unspecified regions get Rs. 264.5 billion in 2016 then what is the ratio of the aids received by Latin America and Caribbean in 2011 to that in 2016?
a) 1687 : 4025 b) 1683 : 4031
c) 4031 : 1683 d) 4025 : 1686
e) None of these

15. If Middle East and North Africa get Rs. 148 billion in 2011, then the aids received by Unspecified regions is what percent more than that received by South of Sahara?
a) 33.33% b) 23.33%
c) 16.66% d) 24.68%
e) None of these

Directions (Q.No.16-20): What value should come in place of question mark (?) in the following questions?

16. $8.6 \times 4.5 \times 30.2 = ?$
a) 1168.74 b) 1248.24
c) 1186.74 d) 1824.14
e) None of these

17. $\frac{17}{9}$ of 1638 of $\frac{19}{7}$ of $\frac{27}{13} = ?$
a) 12442 b) 18462
c) 19628 d) 17442
e) None of these

18. $25897 - 2434 + 3246 - 2642 = 7456 + ?$
a) 26421 b) 15211
c) 16611 d) 14211
e) None of these

19. $23^{2.3} \times 23^{2.6} \times 23^{475.2} = 23^{345+?}$
a) 126.1 b) 135.1
c) 145.1 d) 129.1
e) None of these

20. $7\frac{2}{3} + 8\frac{7}{9} + 2\frac{8}{9} + 4\frac{7}{12} = ?$
a) $39\frac{5}{12}$ b) $26\frac{7}{12}$ c) $23\frac{11}{12}$
d) $40\frac{7}{12}$ e) None of these

Key & Solutions

1. Number of (male + female) visitors in Museum A from School X on Wednesday
$= 350 \times \frac{60}{100} \times \frac{30}{100} + 350 \times \frac{40}{100} \times \frac{70}{100}$
= 63 + 98 = 161 ***Ans: a***

2. Total number of visitors in Museum A on Saturday
$= 400 \times \frac{150}{100} = 600$
Total number of visitors in Museum B on Saturday
$= 120 \times \frac{115}{100} = 138$
Now, total number of female visitors in Museum A and B together on Thursday
$= \left(400 \times \frac{65}{100} + 120 \times \frac{25}{100}\right) = 290$
∴Total number of male visitors in Museum A and B together on Saturday = (600 + 138) − 290
= 738 − 290 = 448 ***Ans: d***

3. Number of female visitors on Friday in Museum B = 50% of
$188 \times \frac{3}{2} = \frac{1}{2} \times 188 \times \frac{3}{2} = 47 \times 3 = 141$
Number of (male + female) visitors in Museum B on Friday
∴50% ⇒ 141
∴100% ⇒141×2=282 ***Ans: d***

4. Required difference = (60% of 350 + 35% of 400) − (30% of 190 + 40% of 280) = (210 + 140) − (57 + 112) = 181 ***Ans: e***

5. Required average
$= \frac{40\% \text{ of } 480 + 60\% \text{ of } 200 + 75\% \text{ of } 120}{3}$
$= \frac{192 + 120 + 90}{3} = \frac{402}{3} = 134$
Ans: a

6. $14x^2 - 7x + 36x - 18 = 0$
$(2x-1)(7x + 18) = 0$
$x = \frac{1}{2}, \frac{-18}{7}$
$8y^2 + 32y - 7y - 28 = 0$
$(y + 4)(8y - 7) = 0$
$y = -4, \frac{7}{8}$
Hence relation cannot be established ***Ans: e***

7. $6x^2 + 30x - 7x - 35 = 0$
$(x + 5)(6x - 7) = 0$
$x = -5, \frac{7}{6}$
$7y^2 + 14y - 23y - 46 = 0$
$(y + 2)(7y - 23) = 0$
$y = -2, \frac{23}{7}$
Hence, relation cannot be established ***Ans: e***

8. I. $x^2 = 6889$
$\therefore x = \sqrt{6889} = \pm 83$
II. $y = \sqrt{7142 - 253} = \sqrt{6889} = 83$
Hence $x \leq y$ ***Ans: b***

9. I. $6x - 11y = 132$ —— (i)
II. $8x + 9y = 34$ —— (ii)
Equation (i) × 4 − (ii) × 3 gives
$24x - 44y = 528$
$24x + 27y = 102$
$-71y = 426$ $\therefore y = -6$
Putting the value of y in equation (i), we get $x = 11$
Hence, $x > y$. ***Ans: a***

10. I. $2x^2 - 4x - 3x + 6 = 0$
$(x - 2)(2x - 3) = 0$
$x = 2, \frac{3}{2}$
$7y^2 - 49y + 3y - 21 = 0$
$(y - 7)(7y + 3) = 0$
$y = 7, \frac{-3}{7}$
Hence, relation can't be established ***Ans: e***

11.

Country	2016	2011	Difference
Latin America & caribbean	11.50× 14 = 161	7.4× 8 = 59.2	101.8
Middle East & North Africa	11.50 × 8 = 92	7.4×10 =74	18
Europe	11.50 × 10 = 115	7.4 × 4 =29.6	85.4
Unspecified	11.50 × 23 =264.5	7.4 × 30 =222	42.5
South of Sahara	11.50 × 24 = 276	7.4 × 25 =185	91
South and Central Asia	11.50 × 15 = 172.5	7.4 × 13 96.2	76.3

Hence the maximum difference is Rs. 101.8 billion ***Ans: e***

12. Required difference
$= \frac{552}{24} \times 100 - \frac{192.4}{13} \times 100 = \text{Rs. } 820$
Ans: b

13. Required % =
$= \frac{(25 + 10) - (13 + 10)}{(25 + 10)} \times 100$
$= \frac{35 - 23}{35} \times 100 = 34.28\%$
Ans: d

14. The aids received by Unspecified region in 2011 = Rs. 253 billion
Required Ratio
$= \frac{\frac{253}{30} \times 8}{\frac{264.5}{23} \times 14} \Rightarrow \frac{67.47}{161}$
$\Rightarrow \frac{1686.75}{4025} \Rightarrow \frac{1687}{4025}$ ***Ans: a***

15. $\text{Req.}\% = \frac{30 - 25}{25} \times 100 = 20\%$ ***Ans: e***

16. 8.6 × 4.5 × 30.2 = 1168.74
Ans: a

17. $\frac{17}{9} \times 1638 \times \frac{19}{7} \times \frac{27}{13} = 17442$ ***Ans: d***

18. 25897 − 2434 + 3246 − 2642 = 7456 + ? Or, ? = 24067 − 7456 = 16611 ***Ans: c***

19. 345 + ? = 2.3 + 2.6 + 475.2
? = 135.1 ***Ans: b***

20. $? = (7 + 8 + 2 + 4)\left(\frac{2}{3} + \frac{7}{9} + \frac{8}{9} + \frac{7}{12}\right)$
$= 21 + \left(\frac{24 + 28 + 32 + 21}{36}\right) = 23\frac{11}{12}$
Ans: c

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



కనుక్కోండి

కింద ఉన్న బొమ్మల్లో రెండు బొమ్మలు ఒకేలా ఉన్నాయి. అవేమిటో కనుక్కోండి.



మీకు తెలుసా?



జింకలు పుట్టిన అరగంటకే నడుస్తాయి



డైనోసార్లు భూమ్మీద 150 మిలియన్ సంవత్సరాలు బతికాయి

నాన్నా చెప్పవా?

ఎక్స్‌రే టెలిస్కోపులు దేనికోసం ఉపయోగిస్తారు


కాంతితాలూకు విభిన్న రూపాలలో కేవలం మన కంటికి కనిపించే కాంతి మాత్రమేగాక రేడియో తరంగాలు, సూక్ష్మతరంగాలు, పరారుణ కాంతి, అతినీలలోహిత కాంతి, ఎక్స్–కిరణాల కాంతి, గామా కిరణాల కాంతి ఉన్నాయి. విశ్వంలోని వివిధ ఖగోళ పదార్థాల ధర్మాలను, వాటి ఉష్ణోగ్రతలనుబట్టి వేర్వేరు రకాలకు చెందిన కాంతి వాటి నుంచి ఉద్గారమవుతుంది. ఉదాహరణకు సున్నా డిగ్రీ సెల్సియస్ కన్నా కొన్ని వందల డిగ్రీలు తక్కువ ఉష్ణోగ్రతతో ఉండే వస్తువుల నుంచి చాలా తక్కువ శక్తితో కూడిన రేడియో, ఇంకా



మైక్రోవేవ్ కాంతి కణాలు విడుదలవుతుంటాయి. సున్నా డిగ్రీ కన్నా ఎగువన కొన్ని వందల డిగ్రీల ఉష్ణోగ్రతతో ఉండే వస్తువులనుంచి ఎక్కువగా పరారుణ కాంతి విడుదలవుతుంటుంది. లక్షలాది డిగ్రీల ఉష్ణోగ్రతతో ఉండే ఖగోళ రాశుల నుంచి వెలువడే శక్తి ప్రధానంగా ఎక్స్–రే కిరణాల వంటి వాటి రూపంలో ఉంటుంది. ఉదాహరణకు నక్షత్ర మండలాల్లో చోటుచేసుకునే భారీ విస్ఫోటనాలు, తీవ్రంగా ఉండే అయస్కాంత క్షేత్రాలు, అతి శక్తివంతమైన గురుత్వాకర్షణ క్షేత్రాలు, న్యూట్రాన్ తారలు, కృష్ణ బిలాలు (బ్లాక్ హోల్స్) ఎక్స్–రే కిరణాల వంటి శక్తినే ఎక్కువగా విడుదల చేస్తుంటాయి. అయితే ఈ తరహా కాంతిని మనం మామూలు టెలిస్కోపులతో గ్రహించి, విశ్లేషించడానికి వీలు కాదు. మనకంటికి కనపించే కాంతి దర్పణాలపై పడినప్పుడు పరావర్తనం చెందితే, ఎక్స్–రే కిరణాలు మాత్రం అందులోంచి చొచ్చుకుని ముందుకు సాగిపోతాయి. అందుకని విశ్వంలోని సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ఎక్స్ కిరణాలను సేకరించి, ఆయా ఖగోళ పదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకొనేందుకు మామూలు టెలిస్కోపులకు బదులుగా ప్రత్యేకంగా రూపొందించే ఎక్స్–రే టెలిస్కోపులను ఉపయోగిస్తారు.

దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న తాళంచెవితో ఒక డోర్ ఓపెన్ చేసుకుని బయటికి వచ్చే మార్గం కనుక్కోండి. తాళంచెవితో ఒక డోర్ మాత్రమే ఓపెన్ అవుతుంది.



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి


mango
onion
ladder
bamboo
peanut
lolipop
compost
apricot




e	u	t	u	n	a	e	p	l
e	e	f	e	z	i	t	r	o
t	j	p	s	j	u	o	e	l
s	r	o	t	s	g	c	d	i
o	k	n	s	j	w	i	d	p
p	a	i	z	o	e	r	a	o
m	w	o	b	f	s	p	l	p
o	e	n	o	g	n	a	m	v
c	c	b	a	m	b	o	o	o

నీడను గుర్తించండి

కింద ఇచ్చిన 5 నీడల్లో పైన ఉన్న డైనోసార్ అసలైన నీడ ఏదో గుర్తించండి



కింద ఇచ్చిన చేప బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి





కాలేయ వ్యాధులకు కొత్త మందులు

– గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు డాక్టర్ చంద్రశేఖరన్



కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ చంద్రశేఖరన్

కర్నూలు(హాస్పిటల్): హెపటైటిస్–బి, సి తదితర కాలేయ వ్యాధుల నివారణకు కొత్త మందులు అందుబాటులోకి వచ్చినట్లు ఇండియన్ సొసైటీ ఆఫ్ గ్యాస్ట్రో ఎంట్రాలజి అధ్యక్షులు డాక్టర్ చంద్రశేఖరన్ (చెన్నై) చెప్పారు. స్థానిక బళ్లారి చౌరస్తా సూరజ్‌గ్రాండ్ హోటల్లో ఆదివారం ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంట్రాలజి ఏపీ చాప్టర్‌ను ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా డాక్టర్ బి. శంకరశర్మ, కార్యదర్శిగా డాక్టర్ వెంకటరంగారెడ్డి, కోశాధికారిగా డాక్టర్ మోహన్‌రెడ్డిఎన్నికయ్యారు.
అనంతరం జరిగిన వైద్య విజ్ఞాన సదస్సులో హెపటైటిస్ జబ్బుల గురించి డాక్టర్ చంద్రశేఖరన్ మాట్లాడారు. హెపటైటిస్ వైరస్ కొన్నేళ్ల పాటు ఏ విధమైన లక్షణాలు చూపకుండా శరీరంలో ఉండి లివర్ సిర్రోసిస్, లివర్ క్యాన్సర్‌కు కారణమవుతున్నాయన్నారు. ఇవి తల్లికి ఉంటే బిడ్డకు, కలుషిత రక్తమార్పిడి, సిరంజిలు, అరక్షిత సెక్స్ వల్ల సంక్రమించే ప్రమాదం ఉందని తెలిపారు. కొత్తగా వచ్చిన సొఫాసుబవిర్, వెల్‌పటాసవిర్ మందులతో 99 శాతం మందిలో హెపటైటిస్– సి ని నయం చేయవచ్చని తెలిపారు. పుట్టిన ప్రతి బిడ్డకూ వ్యాక్సిన్ ఇవ్వడం ద్వారా హెపటైటిస్–బి వ్యాధి నుంచి కాపాడవచ్చని తెలిపారు. ఏసియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంట్రాలజి చైర్మన్ డాక్టర్ డి. నాగేశ్వరరెడ్డి పెద్ద పేగు, చిన్నపేగులో ఉన్న కణతులను ఆపరేషన్ లేకుండా ఎండోస్కోపి ద్వారా తొలగించడంపై వివరించారు. అనంతరం ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు డాక్టర్ నరేష్ భట్ కూడా ప్రసంగించారు.

బీసీ హాస్టల్ ఆవరణలో ఐజీ శ్రమదానం


విద్యార్థులతో కలిసి శ్రమదానం చేస్తున్న ఐజీ

కర్నూలు : బీ క్యాంపు పోలీసు అతిథిగృహం పక్కనే ఉన్న బీసీ హాస్టల్ ఆవరణలో ఆదివారం రాయలసీమ ఐజీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ విద్యార్థులతో కలిసి శ్రమదానం చేశారు. హాస్టల్ ఆవరణతోపాటు చుట్టూ పేరుకుపోయిన చెత్త, పిచ్చిమొక్కలను జేసీబీతో తొలగించి బయటకు తరలించారు. హాస్టల్ ఆవరణం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఐజీ .. విద్యార్థులకు సూచించారు. క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఐఏఎస్, ఐపీఎస్ లాంటి ఉన్నతోద్యోగాలు సాధించాలని పిలుపునిచ్చారు.

జోరు వాన!


నంద్యాల ప్రాంతంలో నీటమునిగిన పంటలు

- కోసిగిలో అత్యధికంగా 88.6 మి.మీ. వర్షపాతం
- జిల్లా సగటున 38.8 మి.మీ. నమోదు
- ఉల్లికి అపార నష్టం
- గణేశ్ నిమజ్జనానికి తొలగిన నీటి అడ్డంకులు


రుద్రవరం: కొండమాయపల్లె చిన్నరాజ చెరువుకు జలకళ


ఉయ్యాలవాడ: ఇంజేడు వద్ద కుందరవాగు ఉధృతి


కుంటలా మారిన గోనెగండ్ల జెడ్పీహెచ్‌ఎస్ గ్రౌండ్

కర్నూలు(అగ్రికల్చర్): జిల్లా వ్యాప్తంగా వర్షాలు ఊపందుకున్నాయి. శనివారం ఉదయం నుంచి ఆదివారం రాత్రి వరకు విస్తారంగా కురిశాయి. అత్యధికంగా కోసిగిలో 88.6 మి.మీ. వర్షపాతం నమోదైంది. అతి తక్కువగా కొలిమిగుండ్ల, చిప్పగిరి మండలాల్లో సెం.మీ. ప్రకారం నమోదు కాగా శ్రీశైలం మండలంలో అసలు నమోదు కాలేదు. ఒక్క రోజులోనే జిల్లా వ్యాప్తంగా 38.8 మి.మీ. నమోదు కావడం విశేషం. ఇటీవలి వరకు ఒక మోస్తరు వర్షాలకే పరిమితమైన రుతుపవనాలు బంగాళాఖాతంలో అల్పపీడనం తోడుకావడంతో జోరందుకున్నాయి. జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురవడంతో చెరువులు, కుంటలు జలకళను సంతరించుకున్నాయి. ఫలితంగా గణేశ్ నిమజ్జనానికి నీటి సమస్య తీరినట్లయింది.

ఉల్లి రైతు గగ్గోలు...

కర్నూలు, ఆదోని రెవెన్యూ డివిజన్‌లో కోత దశలో ఉన్న ఉల్లికి ప్రస్తుత వర్షాలు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. వందల హెక్టార్లలో పంట నీట మునిగింది. వర్షాల వల్ల ఉల్లి తడుస్తుండటం వల్ల నాణ్యత తగ్గి ధరలు తగ్గిపోతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కోసిగి, గోనెగండ్ల, నందవరం, ఎమ్మిగనూరు తదితర మండలాల్లో భారీ వర్షాలకు పత్తి పంట నీట మునిగింది. ఆగస్టు సాధారణ వర్షపాతం 135 మి.మీ. ఉండగా ఇప్పటి వరకు 163.7 మి.మీ. వర్షపాతం నమోదైంది.

మండలం	నమోదైన వర్షపాతం (మి.మీ.)
కొసిగి	88.6
గొనెగండ్ల	85.2
క్రిష్ణగిరి	85.0
నందవరం	73.0
ఎమ్మిగనూరు	69.2
నంద్యాల	66.2
బనగానపల్లి	63.4
కోవెలకుంట్ల	63.0
కోడుమూరు	62.2
కల్లూరు	61.2
ఆళ్లగడ్డ	54.2
ఆస్పరి	51.2
రుద్రవరం	50.2
దొర్నిపాడు	50.2
అవుకు	50.2
కర్నూలు	48.8
పాములపాడు	48.8
ఆత్మకూరు	44.6
డోన్	44.4
సంజామల	43.0
వెలుగోడు	41.6


సంజామల: రోడ్డెక్కి పారుతున్న గొంద్రవాగు

మహానందిలో సినీనటి శ్రీలక్ష్మి


స్వామి అమ్మవార్ల దర్శనం తర్వాత మహానంది ఆలయం ఆవరణలో శ్రీలక్ష్మి

మహానంది: సినీనటి శ్రీలక్ష్మి ఆదివారం శ్రీ కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీ కోదండరామాలయం, వినాయకనందీశ్వర ఆలయాల్లో పూజలు చేశారు. ఆలయ సూపరింటెండెంట్ ఈశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది ఆమెకు స్వామి, అమ్మవారి తీర్థప్రసాదాలు అందించారు.

డాక్టర్ భాస్కర్‌రెడ్డికి మదర్‌థెరిస్సా అవార్డు


రోశయ్య చేతులు మీదుగా అవార్డు అందుకుంటున్న డాక్టర్ భాస్కర్‌రెడ్డి

కర్నూలు(హాస్పిటల్): నగరానికి చెందిన ప్రముఖ హోమియో వైద్యులు డాక్టర్ కె. భాస్కర్‌రెడ్డి మదర్‌థెరిస్సా అవార్డు అందుకున్నారు. హెల్త్‌కేర్ ఇంటర్నేషనల్ వారు ఆదివారం హైదరాబాద్ పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి కె.రోశయ్య చేతులు మీదుగా అవార్డు అందజేశారు. వైద్యరంగంలో తన సేవలకు గుర్తుగా అవార్డు ప్రదానం చేశారని డాక్టర్ కె. భాస్కరరెడ్డి సాక్షికి తెలిపారు.

గణనాయకా.. ఘనవేడుక

అంతటా గణపతి బప్పా మోరియా నినాదాలు మారుమోగుతున్నాయి. మహా గణపతిం.. మనసా స్మరామి, విఘ్న రాజా వినాయకా.. నమోనమామి, జైజై గణేశా.. జయములివ్వు గణేశా.. అంటూ భక్తులు ఆధ్యాత్మిక సంబరంలో మునిగితేలుతున్నారు. ఏక దంతుడు ఊరూవాడను ఏకం చేశాడు. గణపతి నవరాత్రుల సందర్భంగా వినాయక మంటపాల్లో కొలువు దీరిన బొజ్జగణపయ్యలను భక్తి శ్రద్ధలతో పూజిస్తున్నారు. నిర్వాహకులు ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు చేపడుతున్నారు. చవితి ఉత్సవాలు ప్రారంభమై మూడు రోజులు కావడంతో పలు ప్రాంతాల్లో నిమజ్జన కార్యక్రమం షురూ అయ్యింది. జిల్లాలో ఆత్మకూరు, కోవెలకుంట్ల, కోడుమూరు, డోన్, కోసిగి, కౌతాళం తదితర ప్రాంతాల్లో ఆదివారం విగ్రహాలను నిమజ్జనం చేశారు. పార్వతీ తనయుడు గంగమ్మ ఒడి చేరాడు.


గూడూరులో ఆకట్టుకున్న విచిత్ర వేషధారణ


ఉయ్యాలవాడలో నిమజ్జనం సందర్భంగా ఆకట్టుకున్న చెక్క భజన


జూపాడుబంగ్లాలో నిమజ్జనం సందర్భంగా భక్తుల ఆనందహేల


కర్నూలులో వినాయక నిమజ్జనానికి ఊరేగింపుగా వెళ్తున్న భక్తులు


రంగులు చల్లుకుంటున్న కౌతాళం కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థినులు


కోవెలకుంట్ల కుందూనదిలో గణేశుడిని నిమజ్జనం


కర్నూలు ఎస్. నాగప్ప వీధిలో..


అంకిరెడ్డిపల్లెలో నిమజ్జనానికి తరలుతున్న భారీ గణనాథుడు


కర్నూలులో వినాయక పూజలో పాల్గొన్న గౌరు దంపతులు


కోవెలకుంట్లలో గణనాథుల ఊరేగింపు


కర్నూలులో బొజ్జగణపయ్యతో సెల్ఫీ


పాండురంగాపురంలో లడ్డూను వేలంలో దక్కించుకున్న రైతు


ఆదోని ఎంఐజీ కాలనీలో నేషనల్ పాఠశాల వద్ద అన్నదానం


ఆత్మకూరులో విగ్రహాల ఊరేగింపు




కోడుమూరులో శోభాయాత్ర


తుంగభద్ర నది ఒడ్డున వినాయకుడికి పూజలు


కర్నూలు కొత్తపేటలో భక్తుల పూజలు


డోన్ అబ్బిరెడ్డిపల్లె చెరువులో భారీ విగ్రహాన్ని నిమజ్జనం చేస్తున్న దృశ్యం,


తుంగభద్ర నదిలో విగ్రహాన్ని నిమజ్జనం చేస్తున్న భక్తులు


సున్నిపెంటలో 216 రకాలతో గణేశుడికి నైవేద్యం


కోసిగిలో గణనాథుడి ఊరేగింపులో కలశాలతో భక్తులు


ఊరేగింపులో ఆకట్టుకున్న భక్తుల విచిత్ర వేషధారణ

సెల్ఫీ గణేశాకు స్పందన


చిన్నారి బి. సాయి శ్రీ నిధి, పాత బస్టాండ్, కర్నూలు


తన్వీర్ సోదరులు, అయ్యలూరు గ్రామం, నంద్యాల



ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తో తయారు చేసే వినాయక విగ్రహాలు పర్యావరణాన్ని కలుషితం చేస్తాయని హెచ్చరిస్తూ మట్టి గణపతిని ప్రతిష్టించి పూజించాలని ప్రకృతి ప్రేమికులు ఏటా పిలుపునిస్తున్నారు. అయినా భక్తుల్లో పూర్తి స్థాయిలో చైతన్యం లేకపోవడంతో స్వచ్ఛంద సంస్థలు ఉచితంగా మట్టి వినాయకులను పంపిణీ చేస్తూ ప్రోత్సహిస్తారు. ఈ క్రమంలో 'సాక్షి' కూడా ఉద్యమంలో భాగస్వామవుతూ 'సెల్ఫీ గణేశా'కు పిలుపునిచ్చింది. చాలా మంది భక్తులు మట్టి వినాయకులతో జ్ఞాపకంగా తీసుకున్న సెల్ఫీలను సాక్షికి పంపారు. వాటిలో కొన్ని ఇలా.. – కర్నూలు (రాజ్‌విహార్)


మట్టి విగ్రహంతో భారతి, తస్న్య, బైర్మల్ వీధి, నంద్యాల


ఎన్‌డి. మహేష్ రాజ్, భువనేశ్వరి, న్యూ పోస్టల్ కాలనీ, కర్నూలు


మట్టి వినాయక విగ్రహాన్ని పూజిస్తున్న ఆర్. నేహ, కర్నూలు


కర్నూలు పెద్దాసుపత్రి వద్ద హెచ్‌ఎంసీ యూత్ ఆధ్వర్యంలో


మట్టి విగ్రహాలతో పెద్దపాడు యువత